# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఉప ముఖ్యమంత్రి పిఠాపురం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్ షణ్మోహన్


విజయవాడ | సంపుటి:13 | సంచిక:310 | గురువారం | ఏప్రిల్ 24, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




### ఈ ఫలితాలు చాలా సంతోషాన్నిచ్చాయి: మంత్రి నారా లోకేశ్

"ఈ సంవత్సరం 6,14,459 మంది విద్యార్థులు పరీక్ష రాయగా... 4,98,585 మంది ఉత్తీర్ణులై 81.14% ఉత్తీర్ణత నమోదైంది. పార్వతీపురం మన్యం జిల్లా 93.90% ఉత్తీర్ణత రేటుతో అగ్రస్థానంలో ఉండటం, 1,680 పాఠశాలలు 100% ఫలితాలు సాధించడం చూసి నేను సంతోషంగా ఉన్నాను.ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ నా హృదయపూర్వక అభినందనలు. విజయం సాధించని వారు నిరుత్సాహపడకండి. జీవితం రెండవ అవకాశాలను అందిస్తుంది. సప్లిమెంటరీ పరీక్షలు మే 19 నుంచి 28 వరకు జరుగుతాయి. ఇది విజయం సాధించడానికి మరొక అవకాశాన్ని అందిస్తుంది అని మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు.

# టెన్త్ ఫలితాలు విడుదల.. ఉత్తీర్ణత.. 81.14 శాతం

**-టెన్త్ ఫలితాలను 'ఎక్స్' వేదికగా విడుదల చేసిన మంత్రి లోకేశ్**

**-పదో తరగతి ఫలితాల్లో 81.14 శాతం మంది ఉత్తీర్ణత**


**-1,680 స్కూళ్లలో 100 శాతం ఉత్తీర్ణత నమోదు**

**-పార్వతీపురం మన్యం జిల్లాలో అత్యధికంగా 93.90 శాతం ఉత్తీర్ణత**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- రాష్ట్రంలో 10వ తరగతి ఫలితాలు విడుదల య్యాయి. మంత్రి లోకేశ్ ఆన్‌లైన్‌లో ఫలితా లను విడుదల చేశారు. ఈ ఫలితాల్లో మొత్తం 81.14 శాతం మంది ఉత్తీర్ణత సాధిం చారు. 93.90 శాతం ఉత్తీర్ణతతో అగ్ర స్థానంలో పార్వతీపురం మన్యం జిల్లా నిలవగా 47.64 శాతం ఉత్తీర్ణతతో ఆలూరి సీతారామరాజు జిల్లా చివరి స్థానంలో నిలిచింది. 84.09 శాతం ఉత్తీర్ణతతో బాలిక లు పైచేయి సాధించగా 78.31 శాతం ఉత్తీర్ణతతో బాలురు నిలిచారు.మే 19 నుంచి 28 వరకూ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహిం చనున్నారు. 10వ తరగతి పరీక్షలకు 6,14,459 మంది విద్యార్థులు హాజరు కాగా వీరిలో 4,98,585 మంది ఉత్తీర్ణత సాధించారు. 1,680 పాఠశాలల్లో వందశా తం ఫలితాలు వచ్చాయి. కాకినాడ భాష్యం పాఠశలకు చెందిన నేహాంజని అనే విద్యార్థిని 600కు 600 మార్కులు సాధించి అరుదైన రికార్డు సృష్టించింది.రోల్ నంబర్‌ను నమోదు చేస్తే ఫలితాలు: 10వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు మంత్రి నారా లోకేశ్ అభినంద నలు తెలిపారు. ఉత్తీర్ణత సాధించని వారు నిరుత్సాహ పడకుండా సప్లమెంటరీలో అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రీకౌంటింగ్ లేదా రీవెరిఫికే షన్‌కు రేపటి నుంచి (24ఏప్రిల్) మే 1వ తేదీ వరకూ విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖా స్తు చేసుకునే అవకాశం కల్పించారు.

మిగతా 2లో

## టెన్త్ ఫలితాల్లో రికార్డు..
# 600కు 600 మార్కులు




ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- పదో పరగతి పరీక్షల ఫలితాల్లో కాకినాడ విద్యార్థిని చరిత్ర సృష్టించింది. ఇప్పటివరకూ ఎవరికీ సాధ్యం కాని అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకుంది. బుధవారం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో కాకినాడకు చెందిన విద్యార్థిని యల్ల నేహాంజని 600కు 600 మార్కులు సాధించింది. వందకు వందశాతం మార్కులు తెచ్చుకున్న తొలి విద్యార్థినిగా నేహాంజని నిలిచింది. దీంతో ఆమెపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. కాగా.. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం టెన్త్ ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడారు. ఈ సంవత్సరం 6,14,459 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 4,98,585 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు.

81.14 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. పార్వతీపురం మన్యం జిల్లా 93.90% ఉత్తీర్ణతతో తొలి స్థానంలో ఉందని, 1,680 పాఠశాలలు 100% ఫలితాలు సాధించాయని ఆయన ప్రశంసించారు. ఉత్తీర్ణులైన విద్యార్థు లందరికీ మంత్రి లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. విజయం సాధించని విద్యార్థులు నిరుత్సాహపడవద్దని, జీవితంలో రెండో అవకాశం కూడా ఉంటుందని చెప్పారు. సప్లిమెంటరీ పరీక్షలు మే 19 నుంచి 28 వరకు జరుగుతాయని, విజయం సాధించడానికి మరొక అవకాశాన్ని అందిస్తున్నామని లోకేష్ వివరించారు.



## పహల్గాం దాడికి త్వరలోనే గట్టి జవాబు ఇస్తాం

**-ఉగ్రవాదులకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ గట్టి జవాబు**

**-దాడికి పాల్పడిన వారికి, వెనకుండి నడిపించిన వారికీ గట్టి సమాధానం ఇస్తామని వ్యాఖ్య**

**-ఉగ్రవాదాన్ని భారత్ ఏమాత్రం ఉపేక్షించదని స్పష్టీకరణ**


న్యూఢిల్లీ: జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులు, పౌరులే లక్ష్యంగా జరిగిన అత్యంత హేయమైన ఉగ్రదాడిపై భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఈ దాడిలో పలువురు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో, దాడికి పాల్పడిన ఉగ్రవాదులను, వారి వెనకుండి నడిపించిన సూత్రధారులను విడిచిపెట్టబోమని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఉగ్రవాదం పట్ల భారత్ ఏమాత్రం సహించబోదని ఆయన స్పష్టం చేశారు. దాడి ఘటన అనంతరం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ త్రివిధ దళాధిపతులు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌తో సమావేశమయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, "ఇలాంటి చర్యలకు పాల్పడిన వారికి సమీప భవిష్యత్తులోనే గట్టి సమాధానం చెబుతాం" అని హెచ్చరించారు. "దాడి చేసిన వారిని పట్టుకోవడమే కాదు, ఈ కుట్ర వెనుక తెరచాటున దాగి ఉన్న వారిని కూడా వదిలిపెట్టం. దాడి చేసిన వారిని, వారి వెనుక ఉన్న వారిని లక్ష్యంగా చేసుకుంటాం" అని ఆయన స్పష్టం చేశారు.ఉగ్రవాదంపై పోరులో భారత్ ఐక్యంగా ఉందని, ఉగ్రవాదం పట్ల తమది 'జీరో టాలరెన్స్' విధానమని రాజ్‌నాథ్ సింగ్ పునరుద్ఘాటించారు. అవసరమైన, తగిన ప్రతిచర్య తీసుకుంటామని ఆయన తెలిపారు. భారత్ ఒక ప్రాచీన దేశమని, ఉగ్రవాదానికి భయపడదని అన్నారు.



## ఉగ్ర దాడిపై భగ్గుమన్న భారతావని

2





# వీరయ్య చౌదరి హత్య కేసుపై అన్ని విధాలుగా దర్యాప్తు



**-వీరయ్య చౌదరి హత్యను జీర్ణించుకోలేకపోతున్నా వీరయ్య కుటుంబానికి అండగా ఉంటా - సీఎం నారా చంద్రబాబు నాయుడు**

**-భౌతిక కాయానికి సీఎం నివాళులు**

ప్రజాభూమిప్రతినిధి,నాగులుప్పలపాడు/అమ్మనబ్రోలు :- మాజీ ఎంపీపీ, బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్య చౌదరి హత్యను జీర్ణించుకోలేకపోతున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. వీరయ్య చౌదరి సమర్థవంతమైన నాయకుడని, పార్టీ కోసం ఎంతో శ్రమిస్తూ, నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండేవారని గుర్తుచేసు కున్నారు. సమర్ధ నాయకత్వాన్ని ఎదుర్కోలేక హత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. వీరయ్య చౌదరిని దారుణంగా హతమార్చారని, నిందితులను పట్టుకునేం దుకు పోలీసులు12 బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలులో వీరయ్య చౌదరి మృతదేహానికి సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. అనంతరం వీరయ్య చౌదరి కుటుంబసభ్యులను పరామర్శించారు. భార్య సుచరిత, కుమారుడు చంద్ర సిద్ధార్థ్‌ను ఓదార్చి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

మిగతా 2లో



## ఖరీఫ్‌కు ఉత్తరాంధ్రకు నీరు అందించడమే లక్ష్యం: పోలవరం పనులపై మంత్రి నిమ్మల

2

# మంత్రి నారా లోకేష్ బినామీలదే ఉర్సా కంపెనీ

**- తన సన్నిహితుడు కిలారి రాజేష్ ద్వారా పెద్ద ఎత్తున డొల్ల కంపెనీల సృష్టి**

**- సూట్‌కేస్ కంపెనీలకు విలువైన భూములు దారాదత్తం**

**- ప్రజల సంపదను దోచుకుంటున్న చంద్రబాబు, లోకేష్‌లు**

**-వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కారుమూరు వెంకటరెడ్డి**

ప్రజాభుమి ప్రతినిధి,తాడేపల్లి: విశాఖలో రూ.3 వేల కోట్ల విలువైన భూములను 99 పైసలకే డొల్ల కంపెనీ ఉర్సా క్లస్టర్స్‌కు కేటాయించడం వెనుక మంత్రి నారా లోకేష్, ఆయన బినామీలే సూత్రదారు లని వైయస్ఆర్‌సీపీ జాయింట్ సెక్రటరీ కారుమూరు వెంకటరెడ్డి మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాల యంలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ తన సన్నిహితుడు కిలారు రాజే ష్ ద్వారా పెద్ద సంఖ్యలో డొల్ల కంపెనీలను సృష్టించి, వాటికి ప్రభుత్వం ద్వారా కారుచౌకగా విలువైన భూములను కట్టబెడు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంపద సృష్టిస్తానని చెబుతున్న చంద్రబాబు ప్రజల సంపదను దోచుకుంటున్నారని ధ్వజమె త్తారు. ఇంకా ఆయనేమన్నారం టే..." కూట మి ప్రభుత్వం విలువైన భూములను ప్రైవేటు సంస్థలకు దోచిపెడుతోంది. ఊరు, పేరు లేని ఉర్సా క్లస్టర్స్ అనే సంస్థకు విశాఖలో అత్యం త ఖరీదైన భూమిని కారుచౌకగా కట్టబె ట్టింది. గత వారం రోజులుగా దీనిపై రాష్ట్ర



ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ డొల్ల కంపెనీ హైదరాబాద్‌లోని ఒక అపార్ట్‌మెం ట్‌లో రెండు నెలల కిందటే రిజిస్టర్ అయ్యిం ది. అటువంటి కంపెనీకి 56 ఎకరాల భూమి ని కట్టబెడతారనే దానిపై ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## ముగ్గురు ఉగ్రవాదుల ఊహా చిత్రాలు రిలీజ్..

శ్రీనగర్: కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై కాల్పులకు జరిపిన ఉగ్రవాదుల స్కెచ్ ల, ఫోటోలను భద్రతా సంస్థలు విడుదల చేశాయి. ముగ్గురు ఉగ్రవాదులను ఆసిఫ్ ఫుజి, సులేమాన్ షా, అబు తల్హాగా గుర్తించారు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం ముగ్గురు నుండి నలుగురు ఉగ్రవాదులు ఈ దాడిలో పాల్గొన్నట్లు అధికారులు చెప్పారు. పహల్గామ్‌లోని ప్రసిద్ధ బైసరన్ గడ్డి మైదానంలో AK47 గన్స్ తో 20 నిమిషాల పాటు నిరంతరం కాల్పులు జరిపారని సమాచారం. దాడి చేసిన వారు నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా (LeT) అనుబంధ సంస్థ అయిన ది



రెసిస్టెన్స్ ఫ్రంట్ సభ్యులుగా గుర్తించినట్లు తెలుస్తోంది. ఉగ్రవాదుల కోసం భద్రతా దళాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

## టెన్త్ ఫలితాలు విడుదల.. ఉత్తీర్ణత.. 81.14 శాతం

మొదటిపేజీ తరువాయి

సబ్జెక్టులవారీగా ఉత్తీర్ణత: సబ్జెక్టులవారీగా ఉత్తీర్ణత పరిశీలిస్తే మొదటి ల్యాంగ్వేజ్‌లో 95.94 శాతం మంది, రెండవ ల్యాంగ్వేజ్‌లో 99.51శాతం, థర్డ్ ల్యాంగ్వేజ్‌లో 96.10 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. గణితంలో అత్యల్పంగా 86.92 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా సైన్స్ సబ్జెక్టులో 90.17 శాతం మంది, సోషల్‌లో 92.90 శాతం మంది పాసయ్యారు. ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 83.19 శాతం మంది పాస్ కాగా తెలుగు మీడియం విద్యార్థులు 58.59 శాతం మంది పాసయ్యారు. హిందీ మీడియంలో 100 శాతం మంది, ఉర్దూ మీడియంలో 70.71 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.

జిల్లాలవారీగా ఫలితాలు: ఫలితాలను జిల్లాలవారీగా పరిశీలిస్తే 93.90 శాతంతో పార్వతీపురం మన్యం జిల్లా మొదటి స్థానం, 91.43 శాతంతో బీ.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా 2వ స్థానం, 89.14 శాతం ఉత్తీర్ణతతో విశాఖ జిల్లా మూడవ స్థానాల్లో నిలిచాయి. గుంటూరు, అనకాపల్లి, తూర్పుగోదావరి, విజయనగరం, ఎన్టీఆర్, ప్రకాశం, కృష్ణా జిల్లాలు ఆ తర్వాతి 10 స్థానాల్లో నిలిచాయి. పల్నాడు, బాపట్ల, నెల్లూరు, శ్రీకాకుళం, కాకినాడ జిల్లాలు ఆ తర్వాతి 15 స్థానాల్లో నిలిచాయి. 16వ స్థానంలో పశ్చిమ గోదావరి, 17వ స్థానంలో నంద్యాల, 18వ స్థానంలో కడప, 19వ స్థానంలో తిరుపతి, 20వ స్థానంలో అన్నమయ్య జిల్లాలు నిలవగా ఏలూరు, సత్యసాయి, అనంతపురం, చిత్తూరు, కర్నూలు, అల్లూరి సీతారామరాజు జిల్లాలు ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. మార్కుల వారీగా ఒరిజినల్ పాస్ సర్టిఫికెట్లను ఆయా పాఠశాలలకు పంపించనున్నారు. పాఠశాల హెడ్‌మాస్టర్లు విద్యార్థులకు వాటిని అందచేయాల్సిందిగా ఆదేశాలు జారీచేశారు.

బాలికలు అధిక ఉత్తీర్ణత: ఫలితాల్లో బాలురతో పోలిస్తే బాలికలు 5.78 శాతం అధిక ఉత్తీర్ణత సాధించారు. 19 పాఠశాలల్లో సున్నాశాతం ఉత్తీర్ణత నమోదైంది. ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో అత్యధికంగా 95.02 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గత 10 ఏళ్ల ఫలితాలతో పోలిస్తే 2015 నుంచి 2019 వరకు 90 శాతం ఉత్తీర్ణత నమోదైంది. 2020, 2021ల్లో కరోనా కారణంగా పరీక్షలు నిర్వహించకుండానే విద్యార్థులందరినీ పాస్ చేయడంతో 100 శాతం ఫలితాలు నమోదయ్యాయి. 2022లో అతి తక్కువగా 65.26శాతం ఫలితాలు నమోదయ్యాయి.

## వీరయ్య చౌదరి హత్య కేసుపై అన్ని విధాలుగా దర్యాప్తు

మొదటిపేజీ తరువాయి

వీరయ్య సేవలు ఎనలేనివియువగళం పాదయాత్రలో లోకేష్ వెంట 100 రోజులు పాటు నడిచారు. అమరావతి రైతుల పాదయాత్రకు అండగా నిలబడ్డాడు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో నాగులుప్పలపాడు మండలంలో 10 వేల ఓట్ల మెజారిటీ తీసుకొచ్చారంటే వీరయ్య సమర్థతకు నిదర్శనం. చీరాల నియోజకవర్గ పరిశీలకునిగా పార్టీ కార్యక్రమాలు చూశారు. కార్యకర్తలెవరూ అధైర్యపడొద్దు. హత్యపై రాజకీయ, వ్యాపార కోణాల్లోనూ విచారణ చేస్తున్నారు. ఘటనపై సీసీ ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నారు.

హత్యా రాజకీయాలు, హత్యలు చేసే వారు కాలగర్భంలో కలిసిపోతారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లు రాష్ట్రంలో ఎలాంటి రాజకీయాలు నడిచాయో చూశాం. సమర్థ నాయకత్వాన్ని ఎదుర్కోలేక ఇలాంటి ఘోరాలకు పాల్పడుతున్నారు. వీరయ్య చౌదరి కుటుంబాన్ని సొంత కుటుంబసభ్యుల్లా చూసుకుంటా. ఇలాంటి ఘోరం జరగడం జీర్ణించుకోలేకపోతున్నా.టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వండిరాష్ట్రం నేరస్తులకు అడ్డా కాకూడదు కాబట్టి ప్రజలు, కార్యకర్తలు, మీడియా సహా అందరూ ఘటనపై ఎటువంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. బయటకు వచ్చి చెప్పేందుకు వెనకాడేవారు 9121104784 నెంబర్‌కు సమాచారం ఇవ్వొచ్చు' అని సీఎం చంద్రబాబు అన్నారు. వీరయ్యకు నివాళులర్పించిన వారిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలు ఉన్నారు.

# ఖరీఫ్‌కు ఉత్తరాంధ్రకు నీరు అందించడమే లక్ష్యం - పోలవరం పనులపై మంత్రి నిమ్మల

**-ఉత్తరాంధ్రకు ఖరీఫ్ నాటికి గోదావరి జలాలు అందించడమే లక్ష్యమని నిమ్మల వెల్లడి**

**-పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు 8 ప్యాకేజీలుగా వేగవంతం**

**-రూ.1200 కోట్లతో పనులు... జూన్ కల్లా పూర్తి చేసేందుకు ప్రయత్నాలు**

ప్రజాభూమిప్రతినిధి,పోలవరం:-

పోలవరం ప్రాజెక్టు పనులు, ముఖ్యంగా ఎడమ ప్రధాన కాలువ నిర్మాణం శరవేగంగా జరుగుతోందని, ఈ ఖరీఫ్ నాటికి ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. కాకినాడ జిల్లాలో జరుగుతున్న పోలవరం ఎడమ కాలువ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మంత్రి నిమ్మల రామానాయుడు, ఇంజనీర్-ఇన్-చీఫ్ వెంకటేశ్వరరావు, ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ నరసింహమూర్తితో కలిసి తొండంగి మండలం బెండపూడి, శంఖవరం మండలం అన్నవరం వద్ద నిర్మిస్తున్న పంపా ఆక్విడెక్ట్ పనుల పురోగతిని సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎడమ కాలువ పనులను అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్నామని తెలిపారు. "ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే చంద్రబాబు పోలవరం ఎడమ కాలువను సందర్శించి, జూన్ 25 కల్లా మొదటి దశ పనులు పూర్తి చేసి ఉత్తరాంధ్రకు నీరిస్తామని హామీ ఇచ్చారు. ఆ మాట నిలబెట్టుకునేందుకు తక్షణమే రూ.1200 కోట్లు మంజూరు చేసి, టెండర్లు ఖరారు చేసి పనులు ప్రారంభించాం" అని మంత్రి వివరించారు.ఎడమ కాలువ పనులను మొత్తం 8 ప్యాకేజీలుగా విభజించి ఏకకాలంలో పనులు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. కొన్నిచోట్ల పనులు క్లిష్టంగా ఉన్నాయని, ముఖ్యంగా పంపా ఆక్విడెక్ట్ వద్ద ఇటీవల వరకు నీరు నిలిచి ఉండటం, ఇప్పుడు నీటిని తోడి లోతుగా ఫౌండేషన్ పనులు (సుమారు 100 అడుగుల లోతు) చేయాల్సి రావడం సవాలుగా ఉందని అన్నారు. పోలవరం ప్రధాన డ్యామ్ పనుల పురోగతి గురించి మాట్లాడుతూ, డయాఫ్రం వాల్ నిర్మాణం వేగంగా జరుగుతోందని, ఏప్రిల్ 20 నాటికి 200 మీటర్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు.

ఇప్పటికే రెండు కట్టర్లు పనిచేస్తుండగా, ఈ నెలాఖరుకు మూడో కట్టర్ రానుందని చెప్పారు. డిసెంబర్ 2025 నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. మొత్తం ప్రాజెక్టును 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అయితే సాంకేతిక అంశాలు అనుకూలిస్తే 2027 జూన్ నాటికి, అంటే గోదావరి పుష్కరాల సమయానికి పూర్తి చేసే అవకాశాలను కూడా పరిశీలిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పినట్లు మంత్రి నిమ్మల తెలిపారు.

# ఉగ్రదాడిపై భగ్గుమన్న భారతావని

జమ్ముకశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై యావత్ దేశం భగ్గుమంది. పర్యటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని సినీ, రాజకీయ, క్రీడా రంగాలకు చెందిన ప్రముఖులు సహా దేశ ప్రజలంతా ముక్తకంఠంతో ఖండించారు. ముష్కరుల దాడికి నిరసనగా శ్రీనగర్, డోగ్రా, కంగన్ సహా జమ్ముకశ్మీర్‌లో పలు ప్రాంతాల్లో ర్యాలీ చేపట్టారు. అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులపై ప్రతీకారం తీర్చుకోవాలని నినాదాలు చేశారు.

**టెర్రరిజానికి భారత్ లొంగదు : అమిత్ షా**



ఉగ్రవాదానికి భారత్ లొంగదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. పహల్గాంలో పర్యటకుల హత్యకు కారణమైనవారిని వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. బుధవారం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి నివాళులర్పించారు. మృతదేహాల వద్ద పుష్పగుచ్ఛం సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించారు. ఈ మేరకు అమిత్ షా ఎక్స్ లో పోస్ట్ చేశారు.

'అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయండి'...పహల్గాంలో జరిగిన భయంకరమైన ఉగ్రదాడి గురించి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, కశ్మీర్‌లోని పార్టీ నాయకులతో మాట్లాడానని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలిపారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలని ఆయన పేర్కొన్నారు. జమ్ముకశ్మీర్‌లో భద్రత కల్పించడానికి అన్ని రాజకీయ పార్టీలతో మాట్లాడాలని ఖర్గే కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇదే అభిప్రాయాన్ని ఎన్సీపీ (ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే సైతం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

మౌనం పాటించిన జడ్జిలు, న్యాయవాదులు..పహల్గాంలో పర్యటకులే లక్ష్యంగా జరిగిన ఉగ్రదాడిని సుప్రీంకోర్టు సైతం తీవ్రంగా ఖండించింది. ఉగ్రదాడి మృతులకు సంతాపంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదులు ఒక నిమిషం మౌనం పాటించారు. ఉగ్రవాద చర్యను ఖండిస్తూ సుప్రీంకోర్టు ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది."ఈ బుద్ధిహీన హింసాత్మక చర్య అందరి మనస్సాక్షిని కదిలించింది. ఈ దాడి ఉగ్రవాద క్రూరత్వం, అమానవీయతను పూర్తిగా గుర్తు చేస్తుంది. ముష్కరుల దాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి సుప్రీంకోర్టు గౌరవప్రదమైన నివాళులు అర్పిస్తోంది. మృతుల కుటుంబాలకు హృదయపూర్వక సంతాపం తెలియజేస్తున్నాం. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలి." అని సుప్రీంకోర్టు ప్రకటన విడుదల చేసింది.

'కశ్మీర్‌లో ఇలా జరిగినందుకు సిగ్గుపడుతున్నా'..పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడిని కశ్మీరీలపై జరిగిన దాడిగా పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ అభివర్ణించారు. నిందితులను శిక్షించాలని హోంమంత్రి అమిత్ షాను కోరారు. ఈ సంఘటన కశ్మీర్ లో జరిగినందుకు తాను సిగ్గుపడుతున్నానని తెలిపారు. ఈ క్రమంలో దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పారు.ముష్కరదాడికి వ్యతిరేకంగా శ్రీనగర్‌లో జరిగిన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు.

ఖండించిన తమిళనాడు అసెంబ్లీ...ఈ దాడిని తమిళనాడు అసెంబ్లీ ఖండించింది. మృతులకు సంతాపం ప్రకటిస్తూ నిమిషం మౌనం పాటించారు సభ్యులు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిని ఇశా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఆధ్యాత్మికవేత్త సద్గురు జగ్గీవాసుదేవ్ ఖండించారు. దీన్ని భయంతో సమాజాన్ని కుంగదీసే ఉద్దేశంగా అభివర్ణించారు. ఈ దాడికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. "ఉగ్రవాదం ముఖ్య ఉద్దేశ్యం యుద్ధం కాదు. భయంతో సమాజాన్ని కుంగదీయడం, భయాందోళనలను వ్యాప్తి చేయడం, సమాజాన్ని విభజించడం,దేశ ఆర్థిక వృద్ధినిదెబ్బతియ్యడమే. " అని సద్గురు పేర్కొన్నారు.

జమ్ముకశ్మీర్‌లో నిరసనలు...పహల్గాం ఉగ్రదాడికి నిరసగా శ్రీనగర్ లోని పోలీస్ కంట్రోల్ రూమ్ వెలుపల హింసకు వ్యతిరేకంగా ప్రజలు నిరసనలు చేపట్టారు. అలాగే జమ్ములో వివిధ హిందూ సంస్థల సభ్యులు, బీజేపీ నాయకులు నిరసనలు చేశారు. శ్రీనగర్‌లోని లాల్ చౌక్‌లో కశ్మీర్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సభ్యులు ఆందోళనబాట పట్టారు.

# మంత్రి నారా లోకేష్ బినామీలదే ఉర్సా కంపెనీ

మొదటిపేజీ తరువాయి

కూటమి ప్రభుత్వ అవినీతిపై ఇంత పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నా, దీనిపై రాష్ట్రంలోని ఒక్క మంత్రి కూడా ధైర్యంగా ప్రజల ముందుకు వచ్చి వివరణ ఇవ్వలేదు. ఎందుకంటే ఇది డొల్ల కంపెనీ అనే విషయం అందరికీ తెలిసిందే. ఇద్దరు డైరెక్టర్లు తప్ప ఒక్క ఉద్యోగి కూడా లేని ఈ కంపెనీకి ఎకరం రూ.50 కోట్ల విలువైన భూములు, అంటే దాదాపు రూ.3 వేల కోట్ల విలువైన భూమిని కేవలం 99 పైసలకే కట్టబెట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఇటువంటి సూట్‌కేస్ కంపెనీలను పెద్ద ఎత్తున రిజిస్టర్ చేయించడం, వాటికి కారుచౌకగా ఖరీదైన భూములను కట్టబెట్టించడం చేయిస్తున్నారు. ఇది ఒక ఆర్గనైజ్డ్ స్కామ్. ప్రభుత్వమే తమ బినామీలను ముందు పెట్టి, ఆస్తులను దోచేస్తోంది. - వైయస్ జగన్ హయాంలోనే టీసీఎస్‌తో సంప్రదింపులువైయస్ జగన్ ప్రభుత్వ హయాంలోనే టీసీఎస్ ప్రతినిధులతో చర్చలు జరిగాయి. తరువాత కోవిడ్ కారణంగా టీసీఎస్ ఏపీకి రావడం ఆలస్యం అయ్యింది. 2022లో టీసీఎస్‌కు చెందిన చంద్రశేఖరన్ ఏపీకి వచ్చి ప్రభుత్వ అధికారులతో భేటీ అయ్యారు. తరువాత ఎన్నికలు రావడంతో కూటమి ప్రభుత్వం ఏర్పడింది. టీసీఎస్‌తో ప్రభుత్వ సంప్రదింపులు కొనసాగాయి. టీసీఎస్‌కు విశాఖలో 21.16 ఎకరాల భూమిని కేవలం 99 పైసలకే విక్రయిస్తూ కూటమి ప్రభుత్వం ఈనెల 21వ తేదీన జీఓ జారీ చేసింది. ఈ భూముల విలువ వేలకోట్ల రూపాయలు ఉంటుంది. కనీసం వాటి మార్కెట్ విలువపై కొంతశాతం తగ్గించి విక్రయించినా ప్రభుత్వానికి ఆదాయం సమకూరేది. అలా కాకుండా 99 పైసలకు విక్రయించడం చూస్తే, దేశంలో ఎక్కడైనా ఇలా జరిగిందా అనే అనుమానం కలుగుతోంది. ప్రజాసంపదను ప్రైవేటు సంస్థలకు ఇచ్చే సమయంలో ప్రోత్సహాకరంగా విధానాలు ఉండాలే తప్ప, పూర్తిగా ఉచితంగా దారాదత్తం చేసేలా ఏ ప్రభుత్వమైనా వ్యవహరిస్తుందా? ఇలా 99 పైసలకే భూములను విక్రయించినందుకు ఏపీకి టీసీఎస్ నుంచి ఏదైనా ప్రత్యేకమైన మేలు జరుగుతుందా అని చూస్తే, ఆ సంస్థ కల్పించే 12వేల ఉద్యోగాల్లో అన్ని రాష్ట్రాలకు చెందిన వారు ఉంటారు. వైయస్ జగన్ సీఎంగా ఈ రాష్ట్రంలో ఏర్పాటయ్యే సంస్థలు ఖచ్చితంగా డెబ్బై శాతం స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని నిబంధనలు తీసుకువస్తే, ఆనాడు కూటమి పార్టీలు వ్యతిరేకించాయి. ఇప్పుడు టీసీఎస్ కల్పించే ఉద్యోగాల్లో ఓ రెండు వేల మంది ఏపీకి చెందిన వారు ఉంటే, మిగిలిన పదివేల మంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారే ఉంటారు. అలాంటప్పుడు ఈ కేటాయింపులను ప్రశ్నిస్తే, పరిశ్రమలను, ఐటీ సంస్థలను అడ్డుకుంటున్నారని మాపైన దుష్ప్రచారం చేస్తున్నారు. - డొల్ల కంపెనీలకు భూకేటాయింపులుటీసీఎస్‌ను చూపిస్తూ, ఉర్సా లాంటి డొల్ల కంపెనీలను కూడా ఇదే విధంగా గొప్ప ఐటీ సంస్థలుగా చిత్రీకరిస్తూ భూకేటాయింపులు చేసేందుకు ప్రభుత్వం తెగబడింది. ఇరవై వేల రూపాయల అద్దె ఫ్లాట్‌లో నడిచే ఉర్సా సంస్థ ఏకంగా రూ.5 వేల కోట్ల పెట్టుబడులు పెడుతుందంటే, ప్రభుత్వం ఎలా నమ్మింది? పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ, ఆమోదం తెలిపిన బోర్డులు ఏ అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశాయి? ఈ కంపెనీ ప్రమోటర్లు ఎవరు, వారి ఆర్థిక సామర్థ్యం ఎంత, గత అనుభవం ఏమిటీ, ఎంత మంది ఉద్యోగులు దీనిలో పనిచేస్తున్నారనే కనీస వివరాలను కూడా పరిశీలించకుండానే ప్రభుత్వం ఈ సంస్థకు ఎలా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది? ఎందుకంటే ఇది నారా లోకేష్‌కు చెందిన బినామీలకు చెందిన సంస్థ. ఉర్సా ప్రతినిధులు పెందుర్తి విజయ్‌కుమార్, ఆయన కుమారుడు పెందుర్తి కౌశిక్, మరో వ్యక్తి అబ్బూరి సతీష్. వీరు అమెరికాలోని తన సొంత ఇంట్లో ఒక కంపెనీని రిజిస్టర్ చేసుకున్నారు. ఈ కంపెనీని చూపించి ఇటీవల దావోస్‌లో తెలంగాణలో అయిదు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు పెడతామంటూ ఎంఓయు చేసుకున్నారు. తరువాత ఏపీలో కూడా ఇదే తరహాలో మరో అయిదు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు అంటూ స్కామ్‌ను నడిపించారు. గతంలో ఐఎంజీ భారత్ పేరుతో వేల కోట్ల రూపాయల విలువైన భూములను బిల్లీరావుకు కట్టబెట్టేందుకు చంద్రబాబు ఏరకంగా ప్రయత్నించాడో అందరికీ తెలుసు. ఇప్పుడు లోకేష్ తండ్రిని మించిన తనయుడిగా ఉర్సా సంస్థను తెరమీదికి తీసుకువచ్చారు. ఉర్సాకు చేసిన భూకేటాయింపులకు సంబంధించిన జీఓను ఇప్పటి వరకు విడుదల చేయలేదు. టీసీఎస్‌కు జీఓ ఇచ్చారు, ఉర్సాకు మాత్రం జీఓను జారీ చేయలేదు. అంటే ఉర్సాకు సంబంధించిన జీఓను రహస్యంగా ఉంచుతున్నారా? - ఉర్సా సంస్థ ఫైలు ఉరుకులు పెట్టించారుఉర్సా సంస్థ ప్రతినిధులు పెందుర్తి విజయ్‌కుమార్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఒక ఉద్యోగి. మరో డైరెక్టర్ అబ్బూరి సతీష్ అమెరికాలో ఒక చిన్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. వీరిద్దరూ కలిసి ఏపీలో రూ.5 వేల కోట్ల పెట్టుబడులు పెడతామని చెబుతున్నారు. దీనిని స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ ఆమోదించడం, వెంటనే కేబినెట్‌కు వెళ్ళడం, కేబినెట్ కూడా కాపులుప్పాడులో 56 ఎకరాలను 99 పైసలకే అమ్మేయాలని నిర్ణయించడం. ఇదంతా ఎంత ప్రణాళికాబద్ధంగా స్కామ్‌ను నడిపించారో అర్థం అవుతోంది. గత వారం రోజులుగా దీనిపై వైయస్ఆర్‌సీపీ మాట్లాడుతూ ఉంటే ఎల్లోమీడియాలో పెట్టుబడులను అడ్డుకుంటే రాష్ట్రానికే నష్టం అంటూ సిగ్గులేకుండా తప్పుడు రాతలు రాశాయి. డొల్ల కంపెనీలకు విలువైన భూములను దోచిపెడుతుంటే చూస్తూ ఊరుకోవాలా? వైయస్ఆర్‌సీపీ హయాంలో అనేక కంపెనీలను ప్రోత్సహించాం, మీలా ఉచితంగా భూములను దారాదత్తం చేయలేదు. పలు ఐటీ కంపెనీలు విశాఖలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయే నాటికి విశాఖలో 161 స్టార్ట్ అప్ ఐటీ కంపెనీలు ఉంటే, వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో కొత్తగా 425 కంపెనీలు ఏర్పాటయ్యాయి. తెలుగుదేశం దిగిపోయే నాటికి ఐటీ ఉద్యోగులు ఏపీలో 27643 మంది ఉంటే వైయస్ జగన్ ప్రభుత్వ హయాంలో 75,551 మందికి పెరిగారు. మేం అడ్డుకునే వారిమే అయితే వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో కంపెనీలు ఎలా పెరిగాయి, ఉద్యోగులు ఎలా పెరిగారు? ఉర్సా, లులూ వంటి సంస్థలకు కారుచౌకగా భూములను కట్టబెట్టడం ద్వారా, పెద్ద ఎత్తున లబ్ధి పొందాలని చంద్రబాబు, లోకేష్ ప్రయత్నిస్తున్నారు. ఇటువంటి విధానాలను ఖచ్చితంగా ప్రశ్నించి తీరుతా"మని వెంకట రెడ్డి అన్నారు

## దివ్యాంగుడైన ట్రైనర్ తో నేలపై కూర్చొని మాట్లాడిన మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాభూమిప్రతినిధి,ఏలూరు జిల్లా, బుట్టాయిగూడెం మండలం

ఏజెన్సీ ప్రాంత గిరిజనుల నైపుణ్యానికి, ఆర్థిక స్వావలంబనకు బాటలు వేస్తూ ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం పులిరామదుగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన గిరిజన వెదురు హస్తకళల శిక్షణ, తయారీ, ప్రదర్శన కేంద్రాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ నేడు ప్రారంభించారు. మంత్రి నాదెండ్ల స్థానికులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవడమే కాకుండా, పలు అభివృద్ధి కార్యక్రమాలపై హామీ ఇచ్చారు.

శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం, మంత్రి నాదెండ్ల మనోహర్ అక్కడి శిక్షకుడు, దివ్యాంగుడైన మారయ్యతో ప్రత్యేకంగా మాట్లాడారు. మారయ్య నేలపై కూర్చొని ఉండటాన్ని గమనించిన మంత్రి, తాను కూడా నేలపైనే కూర్చుని శిక్షణా కార్యక్రమం, కేంద్రం పనితీరు గురించి ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మారయ్య మాట్లా డుతూ, "ఈ కేంద్రంలో మూడు నెలల పాటు వెదురు హస్తకళలపై శిక్షణ ఇస్తాం. ఐటీడీఏ సహకారంతో



శిక్షణకు అవసరమైన పరికరాలు అందిస్తున్నాం. ఏడాదికి నాలుగు బ్యాచ్‌లలో, ఒక్కో బ్యాచ్‌లో 200 మంది గిరిజన యువతకు శిక్షణ ఇస్తాం" అని వివరిం చారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి యూనిట్లు స్థాపించుకునేందుకు బ్యాంకుల ద్వారా రూ. 2 లక్షల నుంచి రూ. 3 లక్షల వరకు రుణాలు అందించే ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు. తాము తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని మారయ్య మంత్రిని కోరగా, తక్షణమే చర్యలు తీసుకుంటానని మంత్రి మనోహర్ హామీ ఇచ్చారు.అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో పండే పంటలకు, హస్తకళల ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. "గిరిజన ప్రాంతాల్లో అపారమైన సహజ వనరులు, సారవంతమైన భూములు ఉన్నాయి. కానీ, ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధర లభించక గిరిజనులు నష్టపోతున్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు గిరిజన సహకార సంస్థ (జిసిసి) ను బలోపేతం చేస్తాం" అని అన్నారు. గిరిజనుల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి మనోహర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. తాగునీటి సమస్య ఉందని చెప్పగా, గురువారం నుంచే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఐటీడీఏ పీఓను మంత్రి ఆదేశించారు. గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా, మే 1వ తేదీ నుంచి బస్సు సర్వీసు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. రోడ్ల సమస్యను ఏడాదిలోగా పరిష్కరిస్తామని తెలిపారు. వైద్య సేవలపై ఫిర్యాదు చేయగా, ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటలకల్లా ఓపీ పూర్తి చేయాలని, మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

ప్రజాభూమి



# పర్యాటకులపై కాల్పులు అత్యంత హేయమైన చర్య..

## బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన రాష్ట్ర మంత్రి పార్థసారథి..

ప్రజా భూమి ఏలూరు/నూజివీడుప్రతినిధి.



జమ్మూ కాశ్మీర్‌లోని బైసరన్, పహల్గామ్, అనంత్‌నాగ్‌లలో అమాయక పర్యాటకులు, స్థానికులపై మంగళవారం జరిగిన ఉగ్రదాడిని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రంగా ఖండించారు. దీనిని హేయమైన చర్యగా ఆయన పేర్కొన్నారు. 30 మంది అమాయకుల ప్రాణాలను బలిగొన్న, అనేక మందిని గాయపరిచిన సంఘటన అనాగరిక చర్య అన్నారు. మానవత్వం, శాంతి, కాశ్మీర్ ఆతిథ్య స్ఫూర్తిపై దాడిగా ఆయన పేర్కొన్నారు. బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామన్నారు. నాగరిక సమాజంలో ఇటువంటి హింసకు స్థానం లేదన్నారు. అత్యంత హేయమైన దాడికి పాల్పడిన హంతకులు, వెనుకవున్నవారిని న్యాయస్థానం ముందుకు తీసుకురావాలన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మరియు జమ్మూ కాశ్మీర్ ప్రజలతో సంఘీభావంగా భారత్ ఐక్యంగా నిలుస్తుందన్నారు.

# పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మృతులకు జనసేన ఆధ్వర్యంలో మూడు రోజులపాటు సంతాప దినాలు

- జనసేన పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపుతో ఏలూరు జనసేన పార్టీ కార్యాలయాలపై పార్టీ జెండా అవనతం
- ఉగ్రవాద దాడిలో మరణించిన మృతులకు నివాళులర్పించిన రెడ్డి అప్పల నాయుడు

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి.



జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు వదిలిన 28 మంది అమాయక హిందువులకు అశృనివాళులర్పిస్తూ బాధిత కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ఈ దుశ్చర్యను ఖండించి, మృతులకు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. జనసేన పార్టీ పక్షాన మృతులకు సంతాపం తెలియచేస్తూ మూడు రోజులపాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారని తెలిపారు. బుధవారం ఉదయం అన్ని పార్టీ కార్యాలయాలపై పార్టీ జెండాను అవనతం చేస్తూ సగం వరకూ దించి ఉంచాలని స్పష్టం చేశారు.. జనసేన పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు ఏలూరు పార్టీ కార్యాలయంలో సగం జెండాను దించి అవనతం చేశామన్నారు. అలాగే శుక్రవారం సాయంత్రం రాష్ట్రవ్యాప్తంగా మానవ హారాలు నిర్వహించి ఉగ్రవాద దాడిని ఖండించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

# అందరికీ అందుబాటులో కొత్త అంబులెన్స్

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



ఆదివాసీ ప్రాంతంలో అందరికీ అందుబాటులో ఉండేవిధంగా కొత్త అంబులెన్స్ ను ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు ప్రారంభించారు. నియోజకవర్గంలో గత రెండు రోజులుగా పర్యటిస్తున్న మంత్రి నాదెండ్ల కె.ఆర్. పురం లో ఐటిడిఎ పి ఒ కె. రాములు నాయక్, కెఆర్ పురం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో ఆరోగ్య సేవల కొరకు కొనుగోలు చేసిన అంబులెన్స్ ను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ , ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ,జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొటికలపూడిగోవిందరావు , జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి ,జిల్లా కార్యదర్శి గెడ్డమనుగు రవి,గోపాలాపురం జనసేన ఇంచార్జ్ సువర్ణ రాజు, చింతలపూడి జనసేన ఇంచార్జ్ మేకా ఈశ్వరయ్య, పోలవరం నియోజకవర్గం 7 మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు, తెలుగుదేశం, బీజేపీ మండల అధ్యక్షులు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# "కోట" మండలం పదో తరగతిలో ఉత్తీర్ణత 83 శాతం

ప్రజా భూమి, కామవరపుకోట





10 వ తరగతి పరీక్షా ఫలితాలలో మండలం లో 83% శాతం ఉత్తీర్ణత సాదించినట్లు మండల విద్యాశాఖాధికారి -1 డి సుబ్బారావు మరియు మండల విద్యాశాఖాధికారి -2 చిన్నం ప్రశాంత్ కుమార్ తెలిపారు. మండలం లో మొత్తం ప్రభుత్వ పాఠశాలలు 7, ప్రైవేట్ పాఠశాల 7 ఉన్నాయి, వాటిలో మొత్తం 692 మంది పరీక్ష వ్రాయగా 574మంది ఉత్తీర్ణత సాదించారు వారిలో 364 మంది బాలురు, 328 బాలికలు పరీక్ష వ్రాయగా 291మంది బాలురు, 283బాలికలు ఉత్తీర్ణత సాదించారు ప్రభుత్వ పాఠశాలలో స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కామవరపుకోట కు చెందిన చిలుబత్తుల సూర్య దీప్తి 586 మార్కులు సాదించి మండలం లో మొదటి స్థానం సాధించగా అదే స్కూల్ నుండి కె. రమ్య శ్రీ సాయి 574 మార్కులతో రెండవ స్థానం, అదే స్కూల్ కి చెందిన టోకూరి నిహారిక 568 మార్కులతో 3వ స్థానం సాధించినట్లు తెలియ జేసినారు వారికి ఈ సందర్భంగా మండల విద్యాశాఖాది కారులు మరియు గ్రామ పెద్దలు అభినందనలు తెలియజేసినారు.

# గిరిజన వెదురు హస్తకళల శిక్షణ, తయారీ, ప్రదర్శన కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



మండలంలోని పులిరాముడు గూడెంలో గిరిజన వెదురు హస్తకళల శిక్షణ,తయారీ కేంద్రాన్ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖామంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. గత రెండు రోజులుగా నియోజకవర్గంలో పర్యటిస్తున్న మంత్రి నాదెండ్ల బుధవారం పులిరాముడు గూడెంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ క్రమంలో పులి రాముడు గూడెంలో గిరిజన వెదురు హస్తకళల శిక్షణ, తయారీ, ప్రదర్శన కేంద్రాన్ని ప్రారంభించారు. శిక్షణా కేంద్రంలో శిక్షకుడిగా పనిచేస్తున్న దివ్యాంగుడైన మారయ్యని మంత్రి నాదెండ్ల మనోహర్ తాను కూడా కింద కూర్చొని శిక్షణ కేంద్రంలో శిక్షణా కార్యక్రమం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా



మారయ్య మాట్లాడుతూ శిక్షణా కేంద్రంలో వెదురు హస్తకళలలో కళాకృతులు తయారీ శిక్షణను మూడు నెలలపాటు అందిస్తామని, శిక్షణా కాలంలో ఐటిడిఏ సహకారంతో శిక్షణా పరికరాలు ఆందజేస్తామన్నారు. సంవత్సరంలో 4 బ్యాచ్ లకు శిక్షణ అందిస్తామని, ఒకొక్క బ్యాచ్ లో 200 మంది వరకు గిరిజన యువత శిక్షణ పొందుతారన్నారు. శిక్షణ అనంతరం వెదురు హస్తకళల తయారీ యూనిట్ ను ఏర్పాటుచేసేందుకు శిక్షణ పొందిన యువతకు బ్యాంకుల ద్వారా 2 నుండి 3 లక్షల రూపాయల వరకు రుణ సహాయం అందిస్తాయన్నారు. వెదురు హస్తకళల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాల్సిందిగా మారయ్య మంత్రిని కోరగా వెంటనే చర్యలు తీసుకుంటానని మంత్రి మనోహర్ మారయ్యకు హామీ ఇచ్చారు.

# పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి కలచివేసింది.

## ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు

పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో అమాయకులు చనిపోవడం, వారిలో ఇద్దరు తెలుగువారు ఉండటం తనను కలిచివేసిందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమాయకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రమూకలు దాడికి పాల్పడటం హేయమైన చర్యగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభివర్ణించారు. కాశ్మీర్ ప్రాంతంలో ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగించేలా దాడికి తెగబడిన ఉగ్రవాదుల పట్ల కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఉపేక్షించబోదని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. పహల్గాం ఘటనను సీరియస్ గా తీసుకున్న కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టిందని ఎంపీ పేర్కొన్నారు. పహల్గాం ఘటన దురదృష్టకరమని, మృతుల కుటుంబాలకు ఎంపీ మహేష్ కుమార్ ప్రగాఢ సంతాపం తెలిపారు.



ఉగ్రమూకల దాడిలో చనిపోయిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు.

## 'పది' ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభినందనలు.

పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఉత్తీర్ణులు కాలేకపోయిన విద్యార్థులు నిరాశ చెందవద్దని, జీవితం రెండవ అవకాశం ఇస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మనోధైర్యం కల్పించారు. మే 19 నుండి 28 వరకు జరిగే సప్లిమెంటరీ పరీక్షల్లో విజయం సాధించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు.

ఈ సంవత్సరం మొత్తం 6,14,459 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 4,98,585 మంది ఉత్తీర్ణులయ్యారని, ఉత్తీర్ణత శాతం 81.14% రావడం వెనుక రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీసుకున్న చర్యల ఫలితం అని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. మొత్తం 1,680 పాఠశాలలు 100% ఫలితాలు సాధించడం సంతోషం కలిగించిందని ఎంపీ పేర్కొన్నారు. ఏలూరు జిల్లాలో 77.24 శాతం ఫలితాలు సాధించడానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, అధికారులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభినందనలు తెలిపారు.

# గ్రామ సందర్శన - ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి

ఏలూరు ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు పులపర్రు గ్రామ సందర్శన - ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్, వారు మంగళవారం నాడు మండవల్లి మండలంలోని పులపర్రు గ్రామంలో గ్రామ సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలను ఎస్పీ మాట్లాడుతూ ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకు పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని ఆయన భరోసా ఇచ్చారు.గ్రామస్థులు తమ చిన్న చిన్న సమస్యలను కూడా పోలీసులతో సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. చిన్న సమస్యలు పెద్దవి కాకుండా ముందే పరిష్కరించుకుంటే ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రామాల్లోని ప్రజలందరూ పరస్పర సహకారంతో జీవనోపాధిని కొనసాగించాలని, అందుకు






పోలీసు సిబ్బంది పూర్తి తోడ్పాటు అందిస్తుందని ఎస్పీ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారని, ఆలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.రహదారి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రహదారి నియమ నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజలకు పోలీసు సిబ్బంది పూర్తి భరోసాను కల్పిస్తారని ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ హామీ ఇచ్చారు.

# ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు నూటికి నూరుశాతం వినియోగించి,మాదిగల సంక్షేమం అభివృద్ధికి కృషి.

**గత ప్రభుత్వంలో ఎస్సీ సంక్షేమానికి రద్దు చేసిన 28 పథకాలను తిరిగి ప్రారంభిస్తాం.**

**ఎన్డీఏ ప్రభుత్వంలో మాదిగల సంక్షేమానికి పూర్వ వైభవం తీసుకొస్తాము.**

**ఏపి మాదిగ సంక్షేమ సహకార సంస్థ లిమిటెడ్ చైర్పర్సన్ డా.ఉండవల్లి శ్రీదేవి ...**

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి

స్థానిక యస్.సి కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం ఏపి మాదిగ సంక్షేమ సహకార సంస్థ లిమిటెడ్ చైర్పర్సన్ ఉండవల్లి శ్రీదేవి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఒక రూపాయి ఖర్చు చేయలేదని ఉన్న నిధులు పక్కదారి పట్టించారని అన్నారు.ఎన్డీఏ ప్రభుత్వంలో నూటికి నూరుశాతం వినియోగించి,మాదిగల సంక్షేమానికి కృషి చేసి వారిజీవితాలలో వెలుగులు నింపటమే నా ప్రధమ కర్తవ్యం అని ఏపి మాదిగ సంక్షేమ సహకార సంస్థ లిమిటెడ్ చైర్పర్సన్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు. దళితులకు నేను మేనమామను, నా ఎస్సీలు,నా ఎస్టీలు, నా బీసీలు అంటూ గత ప్రభుత్వ నేత దళితు లను మోసం చేశారన్నారు.ఎన్డీఏ ప్రభుత్వం మాదిగల అభివృద్ధికి నూరుశాతం కట్టుబడి ఉందని వారి అభ్యున్నతికి ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో కృషి చేస్తామని చెప్పారు.గత ప్రభుత్వం ఎస్సీలకు రద్దు చేసిన 28 పథకాలను తిరిగి ప్రారంభిస్తున్నట్టు స్పష్టం చేశారు. మాదిగ,మాల,రెల్లి



కార్పొరేషన్‌కు గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని,అభివృద్ధి సంక్షేమం చేసింది శూన్యం అన్నారు.అయిదు దళిత నియోజకవర్గం మధ్య ఏర్పాటు చేసిన ప్రజా రాజధానిని నిర్వీర్యం చేసి దళితుల అభివృద్ధిని విధ్వంసం చేశారని, రాజధాని పూర్తయి ఉంటే అత్యధికంగా లబ్ది పొందేది ఉపాధి పొందేది దళితులేనని ఆమె అన్నారు.

ఎస్సీ,ఎస్టీలకు 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా అందజేస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే సర్వే పేరుతో లబ్ధిదారుల సంఖ్యను సగానికి సగం తగ్గించి దళితవాడల్లో ఉంటేనే ఉచిత విద్యుత్ అమలు అవుతుందని గత ప్రభుత్వం అవమానించిందని అన్నారు.దళిత యువకులు వ్యాపార,పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు దోహదపడే ఎస్సీ కార్పొరేషన్ కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేశారని, ఎస్సీలకు మూడు కార్పొరేషన్ ఏర్పాటు చేసి,ప్రభుత్వ సలహా దారులకు ఏడాదికి చెల్లించిన వేతనంలో సగం కూడా వీరికి ఖర్చు చేయలేదన్నారు.మెరిట్ ప్రకారం రిజర్వేషన్ ప్రకారం భర్తీ చేయవలసిన మెడికల్ కాలేజ్ సీట్లను కూడా అమ్ముకుంటూ దళితులకు తీవ్ర అన్యాయం చేశారని అన్నారు.17 మెడికల్ కాలేజీల ద్వారా దళిత బిడ్డలకు దక్కాల్సిన 544 మెడికల్ సీట్లను కూడా అమ్ముకుని దళితులను డాక్టర్లు కాకుండా గత ప్రభుత్వ అధినేత అడ్డుపడ్డారన్నారు.గత ప్రభుత్వంలో ఎయిడెడ్ వ్యవస్థను నిర్వీర్యం చేయడం, విదేశీ విద్యను ఆక్షలతో ఆటకెక్కించటం, ఫీజు రీయింబర్స్మెంటు చెల్లింపులు జాప్యం చేసి దళితులకు విద్యను దూరం చేశారని అన్నారు. ఏ,బి,సి,డి వర్గీకరణ చేసి ఎన్నో ఉద్యోగాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని అన్నారు. ఉభయ జిల్లాలకు తొలివిడతగా 1740 యూనిట్లకు గాను రూ 58.60 కోట్లు మంజూరు అయ్యాయని, ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని పారదర్శంగా మంజూరు చేయటం జరుగుతుందని దళారులను నమ్మి మోసపోవద్దని ఆమె అన్నారు. టిడిపి అంటేనే మాదిగల ప్రభుత్వమని రానున్న కాలంలో సంక్షేమం, అభివృద్ధి పూర్వ వైభవం తీసుకొస్తామని చైర్పర్సన్ ఉండవల్లి శ్రీదేవి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సొసైటీ కార్యనిర్వాహక సంచాలకులు యం.ముక్కంటి, నాయకులు పొలిమేర హరికృష్ణ, మార్లపూడి పాల్ రాజు,బయ్యారపు రాజేశ్వర రావు, కొమ్ముల రాజేష్,జుంజి మోజెస్, శ్రీరామరమేష్, మహిళా నాయకులు, జిల్లా ఎస్సీ సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో పర్యావరణ అనుకూలమైన పరిశ్రమల ఏర్పాటుకు కృషి.

## రాష్ట్ర మంత్రి నాదెండ్లమనోహర్

ప్రజాభూమి,బుట్టాయిగూడెం

గిరిజన ప్రాంతాలలో పర్యావరణ అనుకూలమైన పరిశ్రమలు ఏర్పాటుచేసి, గిరిజనుల ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ,జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. మండలంలోని పులిరాముడుగూడెంలో బుధవారం ఆయన పర్యటించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మనోహర్ మాట్లాడుతూ గిరిజనుల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గిరిజన ప్రాంతాలను సాధారణ ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. అందమైన అటవీ ప్రాంతంలో ఎన్నో సహజ వనరులుంటాయని, వాటిని ఉపయోగించే గిరిజన ప్రాంతంలో పర్యావరణానికి ఎటువంటి హాని కలగని రీతిలో పరిశ్రమలు ఏర్పాటుచేసి, అందులో గిరిజనులను భాగస్వాములను చేసి వారి ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజన ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుతో ఆయా ప్రాంతాలకు అభివృద్ధి చెందడంతోపాటు గిరిజన యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కలుగుతాయన్నారు. పోలవరం నియోజకవర్గంలో ఏడాదిలోగా రోడ్లు, డ్రైనేజ్, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేస్తున్నాయని, వాటితో పోలవరం నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 27 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు నిర్మించామని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరో 20 కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేస్తామన్నారు. పోలవరం నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ మహిళకు ఉచిత గ్యాస్ సిలండర్లు అందిస్తామని, గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కపిస్తున్నామన్నారు.

ఈ సందర్భంగా పులిరాముడుగూడెంలో త్రాగునీటి సమస్యను తెలియజేయగా గురువారం నుండి ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని ఐటిడిఏ పి ఓ ను మంత్రి ఆదేశించారు. గ్రామాన్ని బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా,



మే,1వ తేదీ నుండి బస్సు సర్వీస్ ను ప్రారంభిస్తామని, ప్రజలందరూ బస్సు సర్వీస్ ను వినియోగించుకోవాలన్నారు. రోడ్ల సమస్యను మంత్రి దృష్టికి తీసుకురాగా ఏడాదిలోగా పోలవరం నియోజకవర్గంలో రోడ్లు నిర్మిస్తామన్నారు. వైద్య సౌకర్యాలపై మంత్రికి విన్నవించగా, ప్రతీ రోజు 12 గంటలకల్లా ఓ.పి . ని పూర్తిచేయాలని, గిరిజనులను మెరుగైన వైద్య సేవలందించాలని వైద్య సిబ్బందిని మంత్రి ఆదేశించారు. మలేరియా, టైఫాయిడ్ వంటి వైరల్ జ్వరాలకు సంబంధించి టెస్టింగ్ కిట్లు, మందులు పూర్తిస్థాయిలో పి .హెచ్.సి. లో అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఉచిత గ్యాస్ సిలండర్లను మహిళలు కోరగా, ఇంకా నమోదు కానీ మహిళల పేర్లను పరిశీలించి , సమస్యను పరిష్కరించి వెంటనే వారికి కూడా ఉచి గ్యాస్ సిలండర్లు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి అంత్యోదయ అన్న యోజన కార్డులు జారీ చేయాలనీ, గ్రామంలో లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పత్సమట్ల ధర్మరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, మాజీ శాసనసభ్యులు ఘంటా మురళి రామకృష్ణ, స్థానిక నాయకులూ కుటికలపూడి గోవిందరావు, జి. సువర్ణరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు
### ఏవో జోకా. అమృత



ప్రజా భూమి కిర్లంపూడి,

కిర్లంపూడిమండలంలోని రబి 2024-25 సీజన్ గాను ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందని మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత తెలిపారు.మండలంలోని వివిధ గ్రామాల్లో ధాన్యం కొనుగోలుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, రైతులందరూ కూడా ధాన్యం నాణ్యత ప్రమాణాలు మరియు తేమశాతం 17 శాతం కన్నా తక్కువ ఉండేలా చూసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి కె చిరంజీవి మాట్లాడుతూ రైతులెవరు దళారులను నమ్మి మోసపోవద్దని రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరను పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు,మండలంలోని ధాన్యం కొనుగోలు సిబ్బంది మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన శ్రీవిద్య పాఠశాల



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.

2025 పదవ తరగతి పరీక్ష ఫలితాలలో శ్రీవిద్య స్కూల్. ఏలేశ్వరం. విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. వంకాయల. హరి ప్రియ 591/600 మార్కులు సాధించి, ప్రత్తిపాడు నియోజకవర్గం లో మొదటి (1) ర్యాంక్ కైవసం చేసుకొంది.మాగపు అర్జువల్లి 583/600 మార్కులు సాధించి స్కూల్ 2 ర్యాంక్, ఉప్పల రూప అమృత 580/600 మార్కులతో స్కూల్ 3 ర్యాంక్ సాధించింది. పరీక్షలకు హాజరు అయిన 58 విద్యార్థులకు 31 విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు.శ్రీవిద్య స్కూల్ కరెస్పాండంట్. టీ వి నాయుడు ప్రిన్సిపాల్ టీ దమయంతి. స్కూల్ డైరెక్టర్. టీ విజయబాబు. చైర్మన్ తో. వేణి. స్కూల్ హెచ్ఎం జి. శ్రీకాంత్ విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు.

## ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థికి పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన పృధ్వి నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



2025 పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏలేశ్వరం మండలంలోనే అత్యధిక మార్కులు 577 మార్కులు సాధించినది.కోనాల పృథ్వీ నాయుడు 577, శిసగం భరతేంద్ర మహేష్ 570, గుండారపు రోహిత్ కుమార్ 561 మొత్తం 214 మందికి 162 మంది ఉత్తీర్ణులు అయ్యి 75.7 శాతం సాధించారు . విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ లక్ష్మీ తులసి , ఎస్ ఎం సి చైర్మన్ కే సత్యనారాయణ , ఉపాధ్యాయులు వెన్నా శ్రీనివాసరావు, ఎం చిన్నిబాబు ముప్పల లోవ ప్రసాద్, ఏ సూరన్న దొర, డి ఏ రాజశేఖర్, జి నాగేశ్వరరావు, బి గంగ రాజు రెడ్డి తదితరులు అభినందించారు

## పది ఫలితాలలో విజయ ఢంకా మోగించిన జె .అన్నవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం జి అన్నవరం గ్రామంలో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో బుధవారం ప్రభంజనం సృష్టించారు మొత్తం 35 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 33 మంది ఉత్తీర్ణత సాధించి ఫలితాలలో విజయ ఢంకా మోగించారు.ఈ సందర్భంగా జె .అన్నవరం గ్రామలో వున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మందపాటి అలర్కరాజు , గ్రామ సర్పంచ్ బాజింకు కళ్యాణి కన్నారావులు తెలుగుదేశం పార్టీ నాయకులు.జె అన్నవరం గ్రామం తరుపున అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు .

## గండేపల్లి మండలం పదవ తరగతి పరీక్షలు 85 శాతం ఉత్తీర్ణత.





ప్రజాభూమి గండేపల్లి.

పదవ తరగతి పరీక్షా ఫలితాలు గండేపల్లి మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి 85% ఉత్తీర్ణత సాధించారు అని విద్యాశాఖ అధికారి నాయక్ తెలిపారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులు 522 గాను ఉత్తీర్ణత అయిన వారు 444 మంది ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొదటి స్థానంలో బి నవ్య శ్రీ హారిక 590 శ్రీ సహస్ర విద్యానికేతన్, రెండో స్థానం బి అర్చన 575 సహస్త్ర విద్య నికేతన్, మూడో స్థానం కె హాసిని 573 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాయకంపల్లి. ప్రభుత్వ పాఠశాలలో మొత్తం హాజరైన విద్యార్థులు 424 మంది ఉత్తీర్ణత సాధించిన వారు 350 మంది ఉత్తీర్ణత శాతం 83%, ప్రైవేటు యాజమాన్యం మొత్తం హాజరైన విద్యార్థులు 98 మంది ఉత్తీర్ణత సాధించిన వారు 94 మంది ఉత్తీర్ణత శాతం 96%, మండలం మొత్తం మీద 85% ఉత్తీర్ణత సాధించారని విద్యాశాఖ అధికారి నాయక్ తెలిపారు.

## ధర్మవరం ఆదర్శ విద్యాలయం పదవ తరగతి విద్యార్థులు ఘనవిజయం
### ప్రిన్సిపాల్ ఆనందం

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు




ప్రత్తిపాడు మండలం ధర్మవరం ఆదర్శ విద్యాలయం విద్యార్థి విద్యార్థినిలు పదో తరగతి ఫలితాల్లో ప్రతి సంవత్సరం అద్భుత విజయం సాధిస్తున్నారు బుధవారం విడుదలైన పదోతరగతి ( ఎస్ ఎస్ సి) ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. విద్యార్థులు 550 10 మంది పైగా ఉత్తీర్ణులయ్యారు. ఆదర్శ విద్యాలయం ప్రిన్సిపాల్ ఆనందం వ్యక్తం చేశారు. అత్యధికంగా 574 మార్కులు స్థానాన్ని దక్కించుకున్నా విద్యార్థినీయులను ఘనంగా సన్మానించారు విద్యార్థుల కృషికి తోడుగా, ఉపాధ్యాయుల మార్గదర్శకత, తల్లిదండ్రుల సహకారం ఈ విజయానికి ప్రధాన కారణమని ఆదర్శ విద్యాలయం ప్రిన్సిపాల్ అన్నారు.ఆదర్శ విద్యాలయం కరెస్పెండెంట్ ప్రిన్సిపాల్ మరియు హెడ్మాస్టర్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు

## పెద్దనాపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మండలాధ్యక్షుడు గొల్లపల్లి నరసింహామూర్తి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజవర్గ ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ రాజాకు గ్రామంలో ఉన్న పలు సమస్యలపై తెలియజేయడం జరిగిందని వెంటనే ఆమె నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. గ్రామంలో గుబ్బాలమ్మ తల్లి గుడి కి ప్రహరి గోడ నిర్మాణానికి 5 లక్షలు, అసంపూర్తిగా ఉన్న సత్తమ్మ తల్లి గుడి నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు, హరిజన పేటలో 33 కెవి లైన్ మార్పు, పేదల కాలనీలో గ్రావెల్ రోడ్లు, నూతన స్తంభాల ఏర్పాటు అలాగే 10 లక్షల రూపాయలతో బరియల్ గ్రౌండ్ సుబ్రహ్మణ్య మరమ్మతులు చేయుటకు నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు... వేసవిని దృష్టిలో పెట్టుకుని వీధులలో గల చిన్న ట్యాంకులు మరియు పైప్లైన్లు మరమ్మతుల కార్యక్రమం త్వరలోనే చేపడుతామని బుజ్జి గ్రామస్తులకు తెలిపారు. పెండింగ్ లో ఉన్న కమ్యూనిటీ భవనాలను, గ్రామాలలో రెండు అంగన్వాడి కేంద్రాలు అసంపూర్ణంగా ఉన్నాయి భవనాల పూర్తి చేసేందుకు ఒక్కొక్క భవనానికి ఐదు లక్షల రూపాయలు చొప్పున 10 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని వీటిని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 33 లక్షలతో గ్రామాలలో సిసి రోడ్లు వేయడం జరిగిందని మరో 30 లక్షలు రూపాయలు రోడ్లు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే ఒక కోటి 35 లక్షల రూపాయలతో వెచ్చించి ఆది ఆంధ్ర కాలనీ నుండి చిందింపేట వరకు బీటీ రోడ్డు వేయడం జరుగుతుందని తెలియజేశారు. అభివృద్ధికి ఐదు సంవత్సరాల దూరంలో మనం ఉంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామానికి ఎమ్మెల్యే సత్య ప్రభ సహకారంతో అనేక నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇవన్నీ కూడా మండల ప్రజా పరిషత్, పంచాయతీ నిధులు, ఎమ్మెల్యే నిధులతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, పంచాయతీ రాజ్ ఎఈ, ఎలక్ట్రికల్ ఎఈ, టిడిపి నాయకుడు సుంకర సత్తిబాబు, ప్రభుత్వ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో శ్రీ భారతి విద్యానికేతన్ హవా కరెస్పాండంట్ సుంకర వీరబాబు

### మండలం ప్రథమ,తృతీయ స్థానాలతో ప్రభంజనం

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



పదవ తరగతి ఫలితాల్లో ప్రత్తిపాడు మండలం ప్రథమ,తృతీయ స్థానాల్లో నిలిచి ఒమ్మంగి ఉన్న శ్రీ భారతి విద్యానికేతన్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు కరస్పాండెంట్ సుంకర వీరబాబు తెలిపారు.పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థుల్ని,వారి తల్లి తల్లిదండ్రులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.పిల్లలని తీర్చిదిద్దిన అధ్యాపక బృందాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ భారతి విద్యానికేతన్ నుండి 69 మంది పరీక్షలకి హాజరు కాగా నూటికి నూరు శాతం ఉత్తీర్ణులైనట్టు తెలిపారు. పల్లాటి లాస్య మానస్విని 600 మార్కులు గాను 588 మార్కులు,గొర్ల దుర్గ వైష్ణవి 583 మార్కులు సాధించి మండలం ప్రథమ,ద్వితీయ స్థానాల్లో నిలిచారని తెలియచేసారు.అలాగే 550 మార్కులు పైబడి 10 మంది, 500 మార్కులు పైబడి 35 మంది విద్యార్థులు సాధించినందుకు గర్వంగా ఉందన్నారు.విలువలతో కూడిన విద్యను అందించడంతో పాటు సాధారణ విద్యార్థుల నుండి అసాధారణ ఫలితాలు సాధించడానికి శ్రీ భారతి విద్యానికేతన్ కృషి చేస్తుందన్నారు.అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయి విద్యను శ్రీ భారతి విద్యానికేతన్ అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామిశెట్టి బుల్లిరామన్న,ఏవోలు సుంకర గంగబాబు,సూరిశెట్టి సత్యనారాయణ,చెవల రాము, రామకుర్తి నాగ చిన్నా,పెట్టం మూర్తి,ఇందుకూరి అనురాధ, గాధం నీలవేణి,కంటా అనంత,వల్లు దుర్గాభవానీలతో పాటు పలువురు విద్యార్థులకి శుభాకాంక్షలు తెలియచేశారు.

## ఏలేశ్వరం బి.ఆర్. అంబేద్కర్ గురుకులం పదోతరగతి ఫలితాల్లో అద్భుత విజయం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం బి.ఆర్. అంబేద్కర్ గురుకులం విద్యార్థులు 2025 విద్యా సంవత్సరంలో బుధవారం విడుదలైన పదోతరగతి (ఎస్ ఎస్ సి ) ఫలితాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. మొత్తం 77 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 74 మంది ఉత్తీర్ణులయ్యారనీ ప్రిన్సిపల్ ఎన్ చంద్ర శారద తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల రాష్ట్రంలోనే రెండో స్థానం సాధించి 96.5 ఉత్తీర్ణతలో శాతం సాధించి రాష్ట్ర స్థాయి లోనూ ప్రశంసనీయంగా నిలిచిందన్నారు .ఈ ఫలితాల్లో టి. మాహి అత్యధికంగా 600 మార్కులు గాను 560 మార్కులు సాధించి మొదటి స్థానాన్ని దక్కించుకొందన్నారు .అలాగే ఎం. అమృత అనే విద్యార్థిని 533 మార్కులు సాధించి రెండవ స్థానం నిలవగా , బి. లలిత 523 మార్కులతో మూడవ స్థానం పొందినట్లు ప్రిన్సిపల్ చంద్ర శారద పేర్కొన్నారు .ఈ సందర్భంగా విజేతలను ప్రిన్సిపాల్ ఎన్ చంద్ర శారద బోధన సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల కృషికి తోడుగా, ఉపాధ్యాయుల మార్గదర్శకత, తల్లిదండ్రుల సహకారం ఈ విజయానికి ప్రధాన కారణమని వారు తెలిపారు.ఏలేశ్వరం బి.ఆర్. అంబేద్కర్ గురుకులం ఈ సఫలతతో తన ప్రతిష్టను మరింత పెంచుకుంది. విజేతలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు, భవిష్యత్తు విద్యారంగంలో విజయాలు సాధించాలని కోరుకుంటు ప్రిన్సిపల్ చంద్ర శారద అభినందనలు తెలిపారు

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఠాపురం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు- జిల్లా కలెక్టర్ షణ్మోహన్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యుడు కొణిదల పవన్ కళ్యాణ్ ఈనెల 25న పిఠాపురం నియోజకవర్గం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై బుధవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఇతర అధికారులతో కలిసి పిఠాపురం ఆర్.ఆర్.బి. హెచ్.ఆర్. గవర్నమెంట్ హై స్కూల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మాట్లాడుతూ ఈనెల 25న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఠాపురం నియోజకవర్గం పర్యటన సందర్భంగా పిఠాపురంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం, రచ్చబండ కార్యక్రమం, మహిళ లబ్ధిదారులకు కుట్టు మిషన్లు, రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ వంటి కార్యక్రమాలలో ఆయన పాల్గొంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఉప ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. హెలిప్యాడ్ ను పిఠాపురం ఆర్.ఆర్.బి.వాచ్.ఆర్. క్రీడా మైదానంలో ఏర్పాటు చేయడం జరిగిందని, హెలిపాడ్ వద్ద ఏర్పాట్లను హౌసింగ్ పీడీ అధికారి పర్యవేక్షించాలని ఆదేశించారు. అదేవిధంగా ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్. గవర్నమెంట్ హై స్కూల్ లో నిర్వహించే రచ్చబండ కార్యక్రమం సక్రమంగా జరిగేందుకు అధికారులు కృషి చేయాలని ఈ కార్యక్రమాన్ని అవసరమైన ఏర్పాట్లను జిల్లా రెవిన్యూ అధికారి, డ్వామా పీడీ, కాకినాడ ఆర్డీవో పర్యవేక్షించాలన్నారు. యు.కొత్తపల్లి గ్రామంలో నిర్మించ నున్న నూతన టీటీడీ కళ్యాణ మండపం, గొల్లప్రోలు, చేబ్రోలు గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శంకుస్థాపన శిలాఫలకాల ఆవిష్కరణ ఉంటుందన్నారు. ఈ ఏర్పాట్లను జేడ్పీ సీఈవో చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం రధాలపేట అంబేద్కర్ సామాజిక భవనంలో బీసీ కార్పొరేషన్ ద్వారా మహిళల విద్యార్థులకు కుట్టు మిషన్లు, వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు యంత్ర పరికరాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ ఏర్పాటులను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, బీసీ కార్పొరేషన్ ఈడీ చూడాలన్నారు. అనంతరం పిఠాపురం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఏరియా ఆస్పత్రికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డీసీఎస్హెచ్ఎస్, ఏపీఎంఎస్ఐడిసి అధికారులు చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. మీడియా ప్రతినిధులు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను సమాచార పౌర సంబంధాల అధికారులు చూడాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటున్నందున తగినంత తాగునీరు, బటర్ మిల్క్, ఇతర స్నాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఉప ముఖ్యమంత్రి కాన్వాయ్ దగ్గర, గ్రీవెన్స్ స్వీకరణ దగ్గర ఆయా గ్రామాల సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంచాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో ప్రతిష్టంగా బారికేడ్లను ఏర్పాటు చేయాలని రోడ్డు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ వద్ద విద్యుత్ స్తంభాలు పనులను విద్యుత్ శాఖ చూడాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఆయా ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. పోలీసు శాఖ ద్వారా బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను జిల్లా కలెక్టర్.. ఎస్పీ, జేసీ, సంబంధిత శాఖల అధికారులతో పరిశీలించి ఏర్పాటుకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఏఎస్పీ మానిష్ పాటిల్ దేవరాజ్, అదనపు ఎస్పీ ఎంజేవీ భాస్కర రావు, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, పాడా పీడీ ఏ.చైత్రవర్షిణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురం పాదగయా క్షేత్రం దర్శించుకున్న దేవదాయ ఏడిసి దంపతులు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన పాదగయా క్షేత్రం శ్రీ రాజరాజేశ్వరీ సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి అమ్మవార్లను పదో శక్తిపీఠమైన పురోహితిక అమ్మవార దేవదాయ శాఖ అడిషనల్ కమీషనర్ టి.చంద్రకుమార్ దంపతులు దర్శనానికి విచ్చేశారు. వారికి వేదపండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి, శ్రీ అమ్మవార్ల, ఆలయ ప్రాంగణంలో వున్న ఆలయాలను దర్శనం చేసుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవదాయ శాఖ అడిషనల్ కమీషనర్ టి.చంద్రకుమార్ దంపతులకు వేదపండితులు వేద ఆశీర్వచనం చేశారు. దేవస్థాన సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ వారికి శేష వస్త్రాలు, స్వామి వారి చిత్ర పటం, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపకమీషనరు డి.ఎల్.వి.రమేష్ బాబు, సహాయ కమీషనరు కుర్రాకుల శ్రీనివాస్, కాకినాడ జిల్లా డి.ఇ.ఓ. ఈ.వి.సుబ్బారావు ఆలయ సిబ్బంది . తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య విజయభేరి



ప్రజా భూమి జగ్గంపేట

పదవ తరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థిని సహస్ర శ్రీ అక్షయ 592, కొప్పుల హరి సాయి శ్రీరామ్ 592 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానం సాధించారు. పాఠశాల స్థాపించిన గత పది సంవత్సరాలుగా మండలంలో తిరుగులేని విజయాలు సాధిస్తూ ప్రతి ఏటా విజయభేరి మోగిస్తుందని ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ తెలిపారు. ఈ ఏడాది 170 విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయిగా 550 పైన 63 మంది , 500 పైబడి 106 మంది విద్యార్థులు మార్కులు సాధించినట్లు తెలిపారు. ప్రతి ఏటా నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి మన్ననలు పొందుతూ అన్నారుప్రథమ స్థానం సాధించిన విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్, మారిశెట్టి భద్రం పలువురు నాయకులు ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

## వర్షాకాలంలో అవసరాలకు సరిపడ ఇసుక నిల్వలు కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



వర్షాకాలంలో భవన నిర్మాణ రంగ అవసరాలకు సరిపడా ఇసుక నిల్వలను భద్ర పరిచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు అంబెద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో బుధవారం కమిటి సభ్యులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో రహదారులకు దగ్గరగా ఉన్న ఇసుక రీచ్ ల లో స్టాక్ యార్డులను నిర్వహించి ఇసుక నిల్వలు చేపట్టాలన్నారు. రావులపాలెం యార్డు లో.1 10 000 మెట్రిక్ టన్నుల ఇసుక నిలవలు వున్నాయన్నారు. మిగిలిన గోపాలపురం జొన్నాడ అమలాపురం స్టాక్ పాయింట్ల లో ఇసుక నిల్వలు చేపట్టాలన్నారు. స్టాక్ పాయింట్లు ఆవాసాల మధ్య కాకుండా సంబందిత తహాశీల్దర్ ల క్లియరెన్స్ సర్టిపికెట్ పొందిన తరువాతనే పాయింట్ లు ఏర్పాటుచేసుకోవాలన్నారు. కపిలేశ్వరపురం మండలంలో పట్టాభూముల లో ఇసుక సేకరణ కొరకు ఆరు రీచ్ లకు గాను నాలుగు రీచ్ లకు మాత్రమే పర్యావరణ అనుమతులు వచ్చాయన్నారు. వీటి తవ్వకాలకు త్వరలో అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి గోదావరి హెడ్వర్క్స్ ఇ ఈ కాశి విశ్వేశ్వరరావు భూగర్భ గనుల శాఖ సహాయ సంచాలకులు ఎల్ వంశీదర్ రెడ్డి జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారి శంకర రావు డిపి ఒ శాంతి లక్ష్మి ఆర్ డి ఒ డి శ్రీనివాసరావు జి ఎస్ డబ్ల్యు ఎస్ కోఆర్డినేటర్ సువిజయ రియాల్టి ఇన్స్పెక్టర్ సుజాత తదితరులు పాల్గొన్నారు .

## పదవ తరగతి ఫలితాలు లో రెండవ స్ధానంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా

ప్రజాభూమి అమలాపురం

పదవతరగతి పరీక్షలు ఫలితాల లో అంబేద్కర్ కోనసీమ జిల్లా రాష్ట్రంలో నే రెండవ స్థానందక్కించుకుంది. 91.43శాతం ఉత్తీర్ణత సాధించింది. జిల్లాలో 18871 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 17253 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు . ఉప్పలగుప్తం మండలంలో 556 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా 541 మంది ఉత్తీర్ణులయ్యారు మండలంలో అక్కల జ్యోషిక శ్రీ ప్రియ 583 మార్కులు సాధించి మండల ఫస్ట్ వచ్చింది.

## పది ఫలితాల్లో జెడ్పీ విద్యార్థులు విజయభేరి.
### కవల విద్యార్థుల ఇద్దరికీ 538 మార్కులే.

ప్రజాభూమి, కాజులూరు.



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాజులూరు విద్యార్థులు పదవతరగతి 2025 ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంపన కృష్ణమూర్తి తెలిపారు. ఏం మేరకు బుధవారం రాష్ట్రవ్యాప్తంగా వెలుగొండ పది ఫలితాల్లో తమ పాఠశాల నుండి 143 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 87 శాతం ఫలితంతో 124 మంది ఉత్తీర్ణులైనారని తెలియజేశారు. 582 మార్కులతో వాసిరెడ్డి రామలక్ష్మి పాఠశాల ప్రథమ స్థానం, 568 మార్కులతో మామిడాడ శిరీష ద్వితీయ స్థానం, 557 మార్కులు తో మెరేటి శివ సాయి లక్ష్మి తృతీయ స్థానం,553 మార్కులతోపంపన శ్రీ రామ్ 4వ స్థానం సాధించారని, మొత్తం 500 మార్కులు దాటి 27 మంది సాధించారని తెలియజేశారు. పాఠశాలలో గల కవల విద్యార్థినిలు రేష్మ, రేణుకలు మార్కులు కూడా ఒకేవిధంగా 538 మార్కులు సాధించడం కొసమెరుపు. అత్యధిక మార్కులు సాధించిన వారిని, ఉత్తీర్ణులైన మొత్తం విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పెంటపాటి పద్దరాజు, మండల విద్యాశాఖాధికారులు డేవిడ్, జాన్ లు, సీనియర్ ఉపాధ్యాయులు కె.వి.వి. సత్యనారాయణ, చింతా నారాయణ మూర్తి, జి.సునీలాదేవి, స్టాఫ్ సెక్రటరీ కె. హరినాథ్, షేక్ వలీ భాషా, ఎస్.రాజ రాజేశ్వరి తదితరులు అభినందించారు.

## పది ఫలితాల్లో ప్రతిభ చాటిన వికాస్ విద్యార్థులు

ప్రజాభూమి,రామచంద్రపురం.



రామచంద్రపురం పట్టణంలో వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదువుతున్న విద్యార్థులు బుధవారం ప్రకటించిన పది ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి తమ ప్రతిభను కనబరిచారు. వీరిలో అల్లు నాగచరిణి – 566, మంతిన మధురిమ శ్రీసత్యసాయి – 558, నీల కళ్యాణి కృష్ణ – 522, ఉప్పలగుప్త దీపిక – 518 మార్కులు సాధించి స్కూల్ టాఫర్స్ గా నిలిచారు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులకు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు , ఉపాధ్యాయులకు కరస్పాండెంట్ వాసంశెట్టి వెంకటరమణ, ప్రిన్సిపాల్ ఝాన్సిలక్ష్మి , ప్రధానోపాధ్యాయులు దామోదర కృష్ణారావు, ఈసంధర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో అభినందించారు. అలాగే విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన మోడరన్ విద్యార్థులు

ప్రజాభూమి,రామచంద్రపురం.



బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రామచంద్రపురం పట్టణంలో ఎస్ఎంటి జిఎండి మోడరన్ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి మాట్లాడుతూ పి స్వాతి –582,ఆర్. ఎల్. సాహితి –576, ఎం ప్రసన్న –571,ఎస్. ఎల్. లాలస –569,ఎస్. ఎస్. మనోహర్ –567,ఎ. ఎస్. ఎస్. ప్రణతి –567,జి. ఎన్. సంయుక్త –567, మార్కులు సాధించినట్లు, ఇలా 500 పైబడి 32 మంది సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత జి.వి రావు మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యంతో కూడిన తమ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల అధినేత జి.వి. రావు, అకాడమిక్ డైరెక్టర్ ఆర్.ఉమాదేవి, ఎం చిట్టిబాబు , మోడల్ స్టాఫ్ అభినందించారు.

## పదో తరగతి లో 600 /570 మార్కులు సాధించిన కౌశెట్టి శశి నాగదేవి



ప్రజా ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ పిఠాపురం మండలం పి దొంతమూరు గ్రామానికి చెందిన పోశెట్టి లోవ బాబు శ్రీమతి నాగ వెంకట కుమారి ప్రథమ కుమార్తె కె శశి నాగదేవి జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది అరుదైన రికార్డు సాధించిన తో ప్రధానోపాధ్యాయులు పలువురు అభినందనలు తెలియజేశారు.

## పర్యాటకులపై ఉగ్రవాదుల కాల్పులు హేయమైన చర్య.



### బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి సుభాష్.

ప్రజాభూమి, రామచంద్రపురం.

జమ్మూ కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా బైసరన్, పహల్గామ్ లో విహరిస్తున్న పర్యాటకులు, స్థానికులపై మంగళవారం జరిగిన ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమైన చర్య అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఖండించారు. ఈ చర్యను ప్రజాస్వామ్య వాదులందరూ ఖండిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కాల్పుల ఘటనలో ఇద్దరు విదేశీయులతో పాటు, 28 మంది అమాయకుల ప్రాణాలను బలిగొని, అనేక మందిని గాయపరిచిన సంఘటన అనాగరిక చర్యగా పేర్కొన్నారు. మానవత్వం, శాంతి, కాశ్మీర్ ఆతిథ్య స్ఫూర్తిపై దాడిగా ఆయన పేర్కొన్నారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబాలకు మంత్రి సుభాష్ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ గాయపడినవారు సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామన్నారు. నాగరిక సమాజంలో ఇటువంటి హింసకు స్థానం లేదన్నారు. అత్యంత హేయమైన దాడికి పాల్పడిన నర హంతకులును న్యాయస్థానం ముందుకు తీసుకురావాలన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా, జమ్మూ కాశ్మీర్ ప్రజలతో సంఘీభావంగా భారత్ ఎల్లప్పుడూ ఐక్యంగా నిలుస్తుందన్నారు.

## కేంద్ర పథకాలు లక్షిత వర్గాలకు అందించే బాధ్యత అధికారులదే :ఎంపి హరీష్ మాధర్

ప్రజాభూమి అమలాపురం



కేంద్ర ప్రభుత్వ పథకాలను లక్షిత వర్గాలకు అందించ వలసి నబాధ్యత ప్రభుత్వ అధకా రులదేన ని అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధర్ అన్నారు. అంబెద్కర్ కోనసీమ జిల్లాలో అమలవుతున్న కేంద్ర ప్రాయోజిత పథకాల తీరు తెన్నులు సమస్యలు ఎదురవుతున్న సవాళ్లు అధికారుల సమన్వయం తదితర అంశాలపై కలెక్టర్ కార్యాలయం లో జరిగిన సమీక్ష లో పాల్గొని మాట్లాడారు. సామాన్యుల ఆర్థిక స్వావలం బనే లక్ష్యంగాకార్యాచరణ ఉండాలన్నారు. సామాన్యులుకు కేంద్ర ప్రాయోజిత పథకాలద్వారా ఆర్థిక ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. వాటిద్వారా కలిగే ప్రయోజనాలు గురించి ప్రజలకు వివరించాలన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో ప్రాధాన్యత పనులకు పెద్ద పీట వేయాలన్నారు. జిల్లావాసులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలన్నారు. క్రీడామేదానాలను అభివృద్ధి చేయాలన్నారు.ఈ కసర్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సి ఇ ఒ వివిఎస్ లక్ష్మణరావు మండపేట శాసన సభ్యులు అంచనాల కమిటి చైర్మెన్ వి జోగేశ్వర రావు ప్రజాప్రతినిధులు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు .

## రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వండి : రక్తదానం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం.

### రక్తదాన శిబిరం ప్రారభంలో మంత్రి సుభాష్.
### రక్త దానం చేసిన కాజులూరు ఎంపిడివో రాంబాబు.
### 49 మంది దాతలు రక్తదానం.

ప్రజాభూమి,కాజులూరు.



అన్ని దానాల్లో రక్తదానం చాలా విలువైనదని, రక్తదానం చేసి ప్రమాదాల్లో ఉన్న వారి ప్రాణాలను కాపాడదామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రమైన కాజులూరు మండల పరిషత్ కార్యాలయంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న వారికోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి సుభాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా ముందుకువచ్చి రక్తదానం చేసి ఇతరులకు మార్గదర్శకంగా నిలిచిన ఎంపీడీవో రాంబాబును, ఎంఈఓ డేవిడ్ రాజు, ఇతర రక్త దాతలను మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. రక్తాన్ని ఎవరు తయారు చేయలేరని, కేవలం దానం చేయడమొక్కటే మార్గమని అన్నారు. రక్తదానం పట్ల ప్రజల్లో ఉన్న అపోహలు, భయాన్ని పోగొట్టి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒకసారి రక్తదానం చేస్తే ముగ్గురు ప్రాణాలు కాపాడవచ్చు అని అన్నారు. తరచుగా రక్తం దానం చేయడం వల్ల క్యాన్సర్ వంటి రోగాల బారిన పడే ముప్పుతప్పుతుందన్నారు. రక్తదానం చేయడం పట్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుని ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానంతో ఆరోగ్యం మెరుగు అవడంతో పాటు, మానసిక సంతృప్తి కలుగుతుందన్నారు. మన వల్ల ఒక ప్రాణం నిలబడితే వచ్చే ఆనందం మాటల్లో వర్ణించలేమన్నారు. ముఖ్యంగా తల సేమియా వంటి వ్యాధిగ్రస్తులకు రక్తం చాలా అత్యవసరమని, వారికి తరచూ రక్తం మార్పిడి అవసరం అవుతుందన్నారు. శిభిరంలో 49 మంది దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేశారు.అయితే దాతల్లో ఎక్కువ శాతం మంది ఉద్యోగులే ఉండటం విశేషం. మండల పరిధిలో గత మూడు రోజుల నుండి ఇక్కడ రక్తదాన శిబిరం ఏర్పాటుపై భారీ స్థాయిలో ప్రచారం చేసినప్పటికీ రాజకీయంగా యువతకాని ,రాజకీయ ప్రముఖులు గాని ముందుకొచ్చి విరివిగా రక్తం ఇవ్వకపోవడం నిర్వాహకులకు కొంతమేర నిరాశే కలిగించింది .మంత్రి సుభాష్ పిలుపు మేరకైనా భారీ స్థాయిలో యువత ముందుకు వచ్చి రక్తదానం చేస్తారని ఆశించారు కాని అలా జరగలేదు. అంటే రక్తదానం చేయడంలో ప్రజల్లో ఇంకా విస్తృతస్థాయి ప్రసారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుస్తోంది.ఈ రక్తదాన శిబిరంలో మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి రాంబాబు, ఎంఈఓ లు డేవిడ్ రాజు, జాన్, వ్యవసాయ శాఖ అధికారి అశోక్, ఏపీవో వెంకటలక్ష్మి, మండల ఇంజనీరింగ్ అధికారి, భవాని శంకర్, డాక్టర్ రామ్మోహన్ ప్రసాద్, సిబ్బంది ఎన్డీఏ కూటమి నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## కృంగిన కల్వర్టు పనులకు మోక్షం:శరవేగంగా పనులు ప్రారంభం

### ప్రజాభూమి కథనానికి స్పందన.

ప్రజాభూమి,రామచంద్రపురం.





రామచంద్రపురం పట్టణ పరిధిలో రామదుర్గసెంటర్ అపెక్స్ అపార్ట్మెంట్ ఎదురుగా ఉన్న డ్రైన్ కల్వర్టుపై భారీ వాహనాలు వెళ్ళి కుంగిపోవటంపై 25 వ వార్డు కౌన్సిలర్ అధికారులకు తెలియజేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో ప్రజాభూమి దినపత్రిక బుధవారం వెలుగులోకి తీసుకురావడంతో అధికార యంత్రాంగం స్పందించింది.దీంతో కృంగిన కల్వర్టు పనులను శరవేగంగా దగ్గరుండి అదికారులు చేయించడం మొదలుపెట్టారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కౌన్సిలర్ సమావేశంలో ఈ అంశాన్ని 25వ వార్డు కౌన్సిలర్ లేవనెత్తడంతో సభాముఖంగా సమస్యపై అధికారులు నిలదీశారు ఈవిషయంలో అదికారులు కంగుతిన్నారు.ఈ సమస్యతో 25 – 28 వార్డుల ప్రజల సమస్యగా గుర్తించిన అధికారులు బుధవారం స్పందించి పనులను చేపట్టించారు . సుమారు 45 రోజుల పైబడి ఇక్కడ సమస్య పరిష్కారానికి నోచుకోక పోవడంతో ప్రజలు, వాహన చోదకులు,వృద్ధులు నిత్యం అనేక ఇబ్బందులు పడుతూ ఉండేవారు. నేటితో ఈ సమస్యపై ప్రజాభూమి దినపత్రికలో కదనం ఎఫెక్ట్ తో అధికారులు స్పందించిన తీరుకు, సమస్య పరిష్కారానికి, ఆయా వార్డుల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులకు వీసీ ఆచార్య ప్రసన్న శ్రీ అభినందనలు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజమహేంద్రవరంలో ఇటీవల నిర్వహించిన అమరావతి ఆర్ట్ ఫెస్టివల్ లో చక్కని సాంస్కృతిక ప్రదర్శనలు చేసిన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ విద్యార్థులను వీసీ ఆచార్య ప్రసన్న శ్రీ సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. బుధవారం యూనివర్సిటీ వీసీ ఛాంబర్ లో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న విసి వివరాలను తెలియజేశారు. ఈ నెల నాలుగో తేదీన రాజమహేంద్ర వరంలో నిర్వహించిన అమరావతి ఆర్ట్ ఫెస్టివల్ లో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఎంతో చురుగ్గా పాల్గొన్నారని తెలిపారు. విశ్వవిద్యాలయం తోపాటు అనుబంధ క్యాంపస్ లు, కళాశాలలకు చెందిన విద్యార్థులు దీనిలో భాగస్వామ్యం అయ్యారని చెప్పారు. 38 మంది విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాల్లో ప్రదర్శనలు ఇచ్చారని, 20 మంది విద్యార్థులు ఆర్ట్ మరియు హస్తకళలు ప్రదర్శించారని తెలియజేశారు. అలాగే ఆర్ట్ ఫెస్టివల్ నిర్వహణ సహకారులుగా 120 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవలందించారని తెలిపారు. రాజమహేంద్రవరంలో చక్కని కార్యక్రమం నిర్వహించిన రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఏపీ స్టేట్ క్రియేటివ్ అండ్ కల్చర్ కమిషన్ చైర్పర్సన్ పొడపాటి తేజస్వి, డైరెక్టర్ ఆర్ మల్లికార్జునరావు మరియు జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి ఆనంద్, కూచిపూడి డిప్లొమా కోర్స్ కోఆర్డినేటర్ కె ఎస్ రాజరాజేశ్వరి దేవి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ పైడిపాల ములకలపూడి పరిధిలోని నల్ల కంకర త్రవ్వకాలపై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

### ప్రజలు అందుబాటులో లేని చోట ప్రజాభిప్రాయ సేకరణ......?
### పెద్దాపురం ఆర్డీవో కె శ్రీ రమణి రౌతులపూడి తాసిల్దార్ ఎం నరేష్ నీ నిలదీసిన స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రజలు

ప్రజా భూమి రౌతులపూడి




రౌతులపూడి మండలం ఎస్.పైడిపాల ములగపూడి పరిధిలోని నల్ల కంకరాయి త్రవ్వకాలకు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రజలు అందుబాటులో లేని చోట కార్యక్రమం చేపట్టారని స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దాపురం ఆర్డీవో కే.శ్రీ రమణి, తహసిల్దార్ ఎస్.నరేష్, పర్యావరణ శాఖ ఈఈ నిర్వహించడం ఏమిటని ప్రజలు అధికారులను నిలదీయడం జరిగింది ఆయా గ్రామాలలో నల్ల కంకర తవ్వకాలు, తోలకాలలో అనేక నష్టాలు వాటిల్లుతున్నాయని ఎటువంటి పరిస్థితులలోను క్వారీలకు అనుమతులు ఇవ్వద్దంటూ గొంతెత్తిన ప్రజలు స్వచ్ఛంద సంస్థలు ముక్తకంఠంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం వేరేచోట పెట్టడంపై అటు ములగపూడి, ఇటు ఎస్.పైడిపాలలో కాకుండా మల్లంపేట పంచాయతీ పరిధిలో సభ నిర్వహించడం పట్ల గ్రామస్తులు ఆగ్రహానికి గురయ్యారు .ప్రభుత్వం కనుక ఈ నల్ల రాయి వారికి అనుమతులు ఇచ్చినట్లయితే ఎటువంటి ఆందోళనకైనా సిద్ధంగా ఉన్నట్లువారు తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రజానికం ఒక స్వచ్ఛంద సంస్థ పై ఎదురుదాడికి పాల్పడిన క్వారీ నిర్వాహకులు అయితే ఇరువర్గాల వాగ్వాదంతో అక్కడి నుండి మెల్లగా జారుకున్న ఆర్డిఓ, ఎమ్మార్వోలు అధికారులు జారుకోగా పోలీసులు ఇరు వర్గాలను శాంతింప చేశారు. ప్రజలు స్వచ్ఛంద సేవా సంస్థలు వారి తవ్వకాలపై తన అభిప్రాయాన్ని తెలియజేసిన అధికారులు మాత్రం ఆయా ప్రాంతాలలో నల్ల కంకర క్వారీలు నిర్వహణకు ఎటువంటి వ్యతిరేకత ప్రజల నుండి లేదని ప్రకటిస్తూ సమావేశాన్ని ముగించారు. అయితే ప్రజలకు చుట్టుపక్కల గ్రామాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా క్వారీ తవ్వకాలను నిర్వహించుకోవచ్చు అని పర్యావరణాన్ని పరిరక్షించాలని స్థానికంగా ఉండే వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.



## అన్నా క్యాంటీన్ తనిఖీ చేసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముందుగా ఆహార పదార్థాలను నాణ్యత పరిశీలించారు. అన్నా క్యాంటీన్ ను పరిశుభ్రత గా ఉంచుకోవాలని, నాణ్యమైన భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. అలాగే భోజనానికి వచ్చిన వారితో భోజనం రుచి గురించి అడిగి తెలుసుకున్నారు. పేదోడికి పట్టెడు అన్నం పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అన్న క్యాంటీన్లను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అన్నా క్యాంటీన్ తో పేద ప్రజలకు కడుపునిండా ఐదు రూపాయలకే భోజనం అందించడం ఆనందకరమన్నారు. ఈ కార్యక్రమం లో బొజ్జా మైసూరారెడ్డి, గంగిరెడ్డి, శీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

### 596 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో అగ్రస్థానంలో నిలిచిన స్వరూప



ప్రజాభూమి పోరుమామిళ్ల: కడప జిల్లా పోరుమామిళ్లశ్రీ వెంకటేశ్వర స్కూల్ విద్యార్థుల ప్రభంజనం బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో పోరుమామిళ్ల మండల కేంద్రంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అఖండ విజయాన్ని సాధించారు. కె. స్వరూప 596 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో అగ్రస్థానంలో నిలిచింది.అంతే కాకుండా పి. ఖాదర్ బాషా 594, జె ఆర్. సాయి ధనుష్ 594, పి. రామదార్మిక 594 డి. గురు హర్షవర్ధన్ 594 మార్కులు సాధించి మండలంలోని కాక జిల్లా స్థాయిలో మొదటి ఐదు ర్యాంకులు సాధించి జిల్లాలో అగ్రస్థానంలో నిలిచింది

## ఉగ్రమూకల ఉన్మాదం దుర్మార్గం

### ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల: అమాయకులైన పర్యాటకులపై విరుచుకుపడి పొట్టన పెట్టుకున్న ఉగ్రమూకల ఉన్మాద చర్యలు దుర్మార్గపూరితమని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి పేర్కొన్నారు. మండలకేంద్రమైన కలసపాడులో రమణారెడ్డి మాట్లాడుతూ ప్రశాంతమైన భారతదేశంలో ఉగ్రవాదులు చేస్తున్న ఇలాంటి దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.మనుషుల ప్రాణం విలువ తెలియని ఇలాంటి కిరాతకులను వెతికి వెతికి ఏరిపారేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఉగ్ర మూకల తుపాకీ తూటాలకు బలి అయిన వారికి ప్రగాఢ సంతాపాన్ని,వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు.మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుని,క్షతగాత్రులకి ఉన్నత స్థాయి వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.వీలైనంత త్వరగా క్షతగాత్రులందరూ కోలుకోవాలని ఆకాంక్షించారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాభూమి పోరుమామిళ్ల: మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 25వ తేదీ శుక్రవారం నిర్వహించినట్లు ఎంపీడీవో రమణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో తప్పక హాజరుకావాలని ఆయన కోరారు. ఆయా శాఖలకు సంబంధించిన సమస్యలను సమావేశంలో చర్చిస్తామని చెప్పారు.

## శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

ప్రజా భూమి పోరుమామిళ్ల: 2024 - 2025 సంవత్సరంకు గాను 10వ తరగతిలో 69 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 69 మంది ( 100% )ఉత్తీర్ణత సాధించారు. వీరిలో594 / 600 చంద్రనాగ వంశీ, 593 / 600 మాహిన్, 592 / 600 మహేశ్వర్ రెడ్డి, 591 / 600 కారుణ్య, 590 / 600 చంద్ర వర్షితమొదలైన వారు అత్యధిక మార్కులు సాధించి సంచలనం సృష్టించారు. మా పాఠశాలలో పటిష్టమైన ప్రణాళికతో ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించడంతో ఈ ఘన విజయాన్ని సాధించాము అని

## ఉగ్రవాదుల కుట్రకు గట్టిగా బుద్ధి చెప్పాలి మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జునరెడ్డి



ప్రజా భూమి పోరుమామిళ్ల: ఉగ్రవాదుల కుట్రకు భారత్ గట్టిగా బుద్ధి చెప్పాలని మాజీ ప్రభుత్వ సహాదారులు నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జమ్మూ కాశ్మీర్ లోని పుల్గామ గ్రామంలో తీవ్రవాదులు జరిపిన మారణ హోమంలో దాదాపు 30 మంది టూరిస్టులు చనిపోవడం 16 మంది గాయాల పాలు కావడం జరిగింది. ఇంతటి ఘాతుగానికి పాల్పడిన పాకిస్తాన్ ప్రేరేపిత లష్కరితో ఇవ్వ అనుబంధ సంస్థ అని ప్రకటించుకోవడం జరిగింది. మొదటినుండి పాకిస్తాన్ తీవ్రవాదులను పెంచి పోషిస్తూ భారత్ పై అనేక ఉగ్రదాడులు జరపడం జరిగింది ఇప్పుడు కూడా ఆ ముష్కరులు మతం పేరుతో విడదీసి చంపడం మీ మోడీకి చెప్పండి అని సవాల్ విసరడం చూస్తుంటే ఇటువంటి మరిన్ని జరిగే అవకాశాలు ఉన్నాయని అర్థమవుతుంది. ఇటువంటి మళ్లీ పునరావతం కాకుండా చేయాలని భారత్ అంటే భయపడే పరిస్థితి కి ఇతర దేశాలు ఉండే విధంగా చేయాలని. 140 కోట్ల పైగా ఉన్న మన దేశంలో భిన్నత్వంలో ఏకత్వం . భిన్న భాషలు భిన్న సంస్కృతులు. అనేక మతాలు కులాలు కలిగిన ఈ భారతదేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి పాకిస్తాన్ చేస్తున్న ఈ కుట్రను గట్టిగా బుద్ధి చెప్పాలని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి కోరారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 16 మంది ముద్దాయిలు కోర్టుకు హాజరు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు



ప్రజాభూమి పోరుమామిళ్ల: డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 16 మంది ముద్దాయిలను కోర్టుకు హాజరు పట్టినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు పేర్కొన్నారు.పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలోని కాశినాయన, కలసపాడు, పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన ముద్దాయిలను బద్వేల్ కోర్టు నందు 16 మందిని హాజరు పరచగా వారి లో 14 మందికి పదివేల రూపాయలు జరిమానా, మరో ఇద్దరికి మూడు రోజులు పాటు జైలు శిక్షను కోర్ట్ జడ్జి ముకేష్ కుమార్ విధించడం జరిగిందని కావున వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపరాదు సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు పేర్కొన్నారు.

## 11 నెంబర్లు లేని ద్విచక్ర వాహనాలు సీజ్ :సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసన్




ప్రజా భూమి పోరుమామిళ్ల: పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, పోరుమామిళ్ల సబ్ ఇన్స్పెక్టర్ ఆర్.వి. కొండారెడ్డి, కలసపాడు సబ్ ఇన్స్పెక్టర్ తిమోతి మరియు సర్కిల్ సిబ్బందితో కలిసి పోరుమామిళ్ల టౌన్ లోని గిరినగర్ కాలనీ నందు నకార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా అన్ని ఇళ్లను తనిఖీ చేసి కొత్త వ్యక్తులకు గురించి తనిఖీ చేయడం జరిగింది . దీంతో పాటు 11 నంబర్లు లేని ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఒక వరం

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన టిడిపి పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి.

ప్రజాభూమి, పులివెందుల



శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల పట్టణంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం టిడిపి పార్లమెంట్ కార్యదర్శి బొజ్జమైసూరారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి చొరవతో, సీఎం సహాయనిధితో నియోజకవర్గంలోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నామని మైసూరా రెడ్డి అన్నారు. పులివెందుల పట్టణం, బయమ్మ తోట వీధికి చెందిన ఫిలిక్స్ అమృత్ చౌదరి కు .50,000/- రూపాయలు, చాకల సావిత్రి కు . 40,500/- రూపాయలు, శ్రీరామగుడి వీధికి చెందిన గంగనపల్లి బేగంబీ కు . 40,351/- రూపాయలు, మిస్సమ్మ బంగ్లా వీధికి చెందిన షేక్ కలి మునిషా కు 20,000/- రూపాయల చెక్కులను లబ్ధిదారుల ఇంటి దగ్గరకే వెళ్లి చెక్కుల ను అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభు త్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు.ప్రాణాపా య స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహా య నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తం గా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైద్యం, విద్యకు పెద్దపీట వేస్తోందని ఆయన అన్నారు .ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్దిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు అన్నారు.ఈ కార్యక్ర మంలో తాళ్లపల్లి వెంకటేశ్వర రెడ్డి , జ్ఞానేశ్వర్ నాయుడు , షేక్ మహమ్మద్ రఫీ , షేక్ గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ముస్లిం నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

### ఈద్గా భూములకు డబ్బు చెల్లించింది వైఎస్ కుటుంబమే వైయస్సార్ హయంలో పులివెందులకు షాదీఖానా

ప్రజాభూమి,పులివెందుల



తెలుగుదేశం పార్టీ ముస్లిం నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని,ఉనికిని చాటుకునేందు కు అవస్థలు మాట్లాడడం తగదని పులివెందుల వైకాపా సోషల్ మీడియా ఇంచార్జ్ జహీర్ అహమ్మ ద్, మైనారిటీ యువ నాయకులు షేక్ బాషా, షేక్ నజీర్ భాష లు అన్నారు. బుధవారం స్థానిక వైయస్ మనోహర్ రెడ్డి నివాస ఆవరణలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదే శం పార్టీ చెందిన ముస్లిం సోదరులు ముస్లిం మైనార్టీ నాయకుడు నిన్న మీడియాలో మాట్లాడు తూ పులివెందులలో షాదిఖానా చంద్రబాబు ప్రభుత్వంలో వచ్చిందని చెప్పడం ఎంతవరకు సమంజసము ఆయనకే తెలియాలన్నారు. తెలుగుదేశం పార్టీలో ఉనికి చాటుకునేందుకు అవాస్తవాలు మాట్లాడడం తగదన్నారు.పులివెందు లలో షాదిఖానా దివంగత వైయస్సార్ హయాంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. షాదీ ఖానా ను స్వయంగా ముఖ్యమంత్రి హొదాలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే ఈద్గాకు సంబంధించిన 2.62 సెంట్ల భూమి యొక్క రిజిస్ట్రేషన్ హక్కుదారులకు, భూమిలో పొజిషన్ సర్టిఫికెట్ ఉన్నవారికి వైయస్ కుటుంబ సభ్యులు పులివెందుల ముస్లింలకు ఈద్గా ఏర్పాటు కోసం డబ్బులు కూడా చెల్లించడం జరిగింద న్నారు. ఆనాడు ఈద్గాను కూలదోల్చినప్పుడు తెలుగుదేశం అధికారంలో ఉండి తమరు ఏం చేశారని తెలుగు దేశం పార్టీ ముస్లిం నాయకులను వారు ప్రశ్నించా రు. కూల్చిన వారిపై కేసులు కూడా నమోదు చేయలేదన్నారు. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ ముస్లిం నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని వారు హితవు పలికారు.

## ఒంటిమిట్ట మండలంలో పదవ తరగతి ఫలితాలు: ప్రైవేట్ పాఠశాలలకు మెరుగైన విజయం

### నిరాశపరచిన ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండలంలో పదవ తరగతి పరీక్షలు రాసిన 322 మంది విద్యార్థులలో 177 మంది ఉత్తీర్ణత సాధించారు. దీంతో మండల స్థాయి ఉత్తీర్ణత శాతం 55%గా ఉంది. మడపంపల్లి వద్ద ఉన్నపెన్నా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, లో 21 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. ఇందులో అలేఖ్య 592, జాహ్నవి 582, రోషిని 581 మార్కులు సాధించారు.ఒంటిమిట్టలోని శ్రీ సాయిభారతి హై స్కూల్ లో కూడా 21 మంది పరీక్షలు రాయగా శాతశాతం విజయం సాధించారు. రెడ్డి విహారిక 570, హప్సా సుల్తానా 568 మార్కులు పొందారు.ఒంటిమిట్ట జిల్లా పరిషత్ హై స్కూల్ ఫలితాలు తల్లిదండ్రులకు నిరాశ కలిగించాయి లో 86 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 33 మంది విద్యార్థులు మాత్రమే పాస్ అయ్యారు. ఐశ్వర్య 566, మానస 561, సాయి ప్రణీత 516 మార్కులతో మెరిశారు.మాధవరం జిల్లా పరిషత్ హై స్కూల్ లో 71 మంది పరీక్షలు రాయగా 49 మంది పాస్ అయ్యారు. ఈ పాఠశాల నుంచి సుప్రత్ రెడ్డి 561, నవీన్ 542, హరిప్రియ 541 మార్కులు సాధించారు.రాచపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో 52 మంది పరీక్షలు రాయగా 23 మంది ఉత్తీర్ణత సాధించారు. యాసిన్ 533, మున్ ఆఫ్ 510, రాధా 486 మార్కులతో మంచి ఫలితాలు అందుకున్నారు. చింతరాచపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో 32 మంది పరీక్షలు రాయగా 9 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. గౌతమ్ 520, రెడ్డి చందన 519 మార్కులు సాధించారు.ఏ వీ ఎస్ హై స్కూల్ లో 18 మంది పరీక్షలు రాయగా 12 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

## జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య: ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



జమ్ముకాశ్మీర్ పహల్గాంలో చోటుచేసుకున్న ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య అని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్యగా పేర్కొంటూ, ఈ దుశ్చర్య సంఘటనపై దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. సామాన్యులను, మిలట్రీ అధికారులను, సైన్యాన్ని, పర్యాటకులను ఇలా ఎంతమందిని పొట్టన పెట్టుకుంటారన్నారు. దేశ సమగ్రతను విచ్ఛిన్నం చేయడానికి కొంతమంది విచ్ఛిన్నకారులు, ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని, దేశమంతా ఒక్కటై ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పెకిలించాలన్నారు. దాడిని నిర్ద్వంద్వంగా ప్రతి ఒక్కరూ ఖండిచాలని తెలిపారు. అమాయక పౌరులపై, ముఖ్యంగా పర్యాటకులపై దాడి చేయడం భయంకరమైనదని, క్షమించరానిదని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుని అండగా నిలవాలని , క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు. గాయపడిన వారు వేగంగా కోలుకోవాలని ఆయన ఆక్షాంక్షించారు. టెర్రరిస్టుల మారణకాండ ఎక్కడా పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి కోరారు. అలాగే ఈ ఘటనలోఇద్దరు ఆంధ్రప్రదేశ్ కు చెందిన విశాఖ వాసి చంద్రమౌళిని, కావలికి చెందిన సోమిశెట్టి మధుసూదన్ రావును ముష్కరులు దారుణంగా హత్య చేసినట్టు తెలిసిందివారి మరణానికి సంతాపం తెలిపారు.

## పదవ తరగతి ఫలితాల్లో ఉషాకిరణ్ విద్యార్థుల ప్రతిభ

### - కరస్పాండెంట్ బిఎస్. రమణా రెడ్డి




ప్రజాభూమి, వేంపల్లె బుధవారం వెలుబడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉషా కిరణ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారని పాఠశాల కరస్పాండెంట్ బిఎస్. రమణారెడ్డి తెలిపారు. పి.తేజేష్ 593 మార్కులు, జి.హర్షిని 592 మార్కులు, పి.అనూష్ వర్ధన్ 591 మార్కులు, ఏ.వి. లోకేష్ 589 మార్కులు, కే. స్నేహిత 587 మార్కులు, పి. కేశవా నందు 584 మార్కులు, ఏ. బృంద 579, కే .ముఖేష్ కుమార్ 579, జి విష్ణువర్ధన్ 578 మార్కులు సాధించి చక్కటి ప్రతిభ కనబరిచినట్లు కరస్పాండెంట్ తెలియజేశారు. ఘన విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కరస్పాండెంట్ బి.ఎస్. రమణారెడ్డి ఉపాధ్యాయ బృందము అభినందించారు.

## పదిలో మొదటి స్థానం బాలికదే 89.44% ఉత్తీర్ణత

### ఎంఈఓ నాగేశ్వర్ నాయక్

ప్రజా భూమి ముద్దనూరు



మండల పరిధిలోని అన్ని పాఠశాలలో పది పరీక్షలు రాసిన విద్యార్థిని విద్యార్థులలో మండల పరిధిలోమొదట స్థానం కే వైష్ణవి అనే బాలిక 586 మార్కులతో కైవసం చేసుకున్నారని ఈ బాలిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో చదివిందని ఎంఈఓ నాగేశ్వర్ నాయక్ పేర్కొన్నారు. అలాగే మండల పరిధిలోని అన్ని పాఠశాలలో322 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాయగా 288 మంది ఉత్తీర్ణత తో 89. 44% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అలాగే మండలంలో టాపర్గా నిలిచిన వైష్ణవి తల్లిదండ్రులను అభినందించారు.

## శాంతి భద్రతలు ఉల్లంఘీస్తే కఠిన చర్యలు

### ఇనగనూరు గ్రామంలో నాకాబంది



ప్రజా భూమి తొండూరు: శాంతి భద్రతలు ఉల్లాంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాము అని సీఐ వెంకట రమణ తెలిపారు. తొండూరు మండలం ఇనగలూరు గ్రామంలో పోలీసుల బుధవారం నాకాబంది,కార్డెన్ సెర్చ్ నిర్వహిం చారు. కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ఆదేశాల మేరకు రూరల్ సీఐ వెంకట రమణ, ఎస్సై ఘన మద్దిలేటి, పోలీస్ లతో కలిసి నాకాబందీ బుధ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రౌడీషీటర్లను హెచ్చరించారు.అనంతరం నాయకులు ఇళ్లల్లో తనిఖీ నిర్వహించారు.

## బ్రాహ్మణపల్లె జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఫస్ట్ చంద్రిక

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ పల్లె గ్రామంలో జడ్పీహెచ్ ఎస్ స్కూల్లోపదవ తరగతి చదివిన చంద్రిక బుధవారం వచ్చిన ఫలితాలలో 600 మార్కులకు 567 సాధించి స్కూల్ ఫస్ట్ గా నిలిచింది. స్కూల్ ఫస్ట్ వచ్చిన చంద్రికను టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె వెంకట్రామిరెడ్డి చంద్రికను చరవాణి ద్వారా అభినందించారు. అనంతరం స్కూల్ స్టాఫ్ చంద్రిక ను అభినందించారు.




ప్రజాభూమి



## జమ్మూ కాశ్మీర్ ఘటన చాలా బాధాకరం శ్రీ ప్రతాప్ స్వామీజీ

ప్రజాభూమి, రామచంద్రపురం



జమ్మూ కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పహల్గామ్ లో పర్యాటకులపై ఉగ్రమూకలు చేసిన దాడులు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి అని ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ ప్రతాప్ స్వామీజీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దాడిలో పలువురు మృతి చెందగా కొంతమంది పర్యాటకులు గాయాల పాలు కావడం తీవ్ర బాధాకరం అన్నారు. ఉగ్ర మూకల రూపంలో ఉన్న మత ఉన్మాద తీవ్రవాదులు జమ్మూ కాశ్మీర్ లో అస్థిరత సృష్టించి అభివృద్ధిని అడ్డుకోవడం కోసం పర్యాటకులపై ఉగ్రదాడులకు పాల్పడడం విచారకరం. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. ఈ ఘటనతో యావత్ భారతదేశం మరో కుమారు ఉలిక్కిపడిందని, హిందుత్వంపై ఉగ్రవాదం తో మత ఉన్మాదాలకు ఇది నిదర్శనమని బాధను వ్యక్తం చేశారు.

## కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడి పిరికి పందల చర్య: చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

ప్రజాభూమి, తిరుపతి రూరల్




జమ్మూకాశ్మీర్ సమీపంలోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్ర వాదులు దాడి జరపడం పిరికిపందల చర్యని చంద్రగిరి నియోజక వర్గ వైఎస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తిరుపతి రూరల్ మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ మూలం చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దుశ్చర్యలను ఖండిస్తూ నల్ల బ్యాడ్జిలతో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ సైనిక దుస్తులలో వచ్చిన ముష్కరులు మారణకాండకు దిగడం హేయమైన చర్య అన్నారు. పర్యాటకులపై తుపాకులు ఎక్కుపెట్టి దుర్మార్గంగా కాల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భారత సైన్యం ఉగ్రవాదులను ఏరివేయడానికి సన్నద్ధం కావాలని కోరారు. ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేయడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉగ్రవాదుల చేతిలో అకాల మరణం చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని కల్పించాలని, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని దేవున్ని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ విడుదల మాదవరెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు హరికృష్ణారెడ్డి, జయకర్, వెంకటరమణ, కోటి, మన్నూరు శివ, రవి, రాజ, భారతి, అరుణ్, ప్రకాష్, హేమాద్రి, విజయలక్ష్మి, శశి, కుప్పిరెడ్డిగారి ప్రతాప్‌రెడ్డి, గురు స్వామిరెడ్డిలు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు సవరణచట్టం కర పత్రాలను విడుదల చేసిన బిజెపి నాయకులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం అసెంబ్లీ ఇన్చార్జ్ పివి కృష్ణారావు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పొంతల కృష్ణ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బిజెపి ముస్లిం మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ షబానా మాట్లాడుతూ ఈ సవరణ చట్ట విషయంలో ముస్లిం ప్రజలు అనుమానాలు నివృత్తి చేయుట కొరకు అవగాహన సదస్సులు రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి మండల స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ చట్టం అమలు అవుతే పేద ముస్లిం లందరికీ న్యాయం జరిగే వారి విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలకు మెరుగుపడుతుందని కొందరు చైనా పాకిస్తాన్ సిద్ధాంతవాదులు ముస్లిమ్స్ను తప్పుదావ పట్టిస్తున్నారని ఆమె అన్నారు కొంత భూమి బడ ముస్లిం రాజకీయ నాయకుల చేతుల్లో ఉంచుకొని వారే బెనిఫిట్ పొందుతూ పేద ముస్లిమ్స్ కు చెందిన అన్యాయం చేస్తున్నారని ఈ చట్టం అమనవతి అందరికీ సమాన న్యాయం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ ఎస్ సరోజిని శెట్టి చంద్రశేఖర్ చిన్నయ్యపి ఆంజనేయులు శివప్రసాద్ మీ రావాలి భాష రామకృష్ణ మద్దెల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి పరీక్షల్లో 85.2శాతం ఉత్తీర్ణత

ప్రజాభూమి,రామచంద్రాపురం




పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రామచంద్రపురం మండల విద్యార్థులు 85.2 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ లు మార్కొండయ్య నాయుడు, జయవేలు తెలిపారు. బుధవారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో మండలంలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 ఉన్నత పాఠశాలలో 250 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 213 మంది ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. కే కే వి పురం ఉన్నత పాఠశాల నాగూర్ కాలనీకి చెందిన షహనాజ్ 570 మార్కులతో ప్రథమ స్థానం, కుప్పం బాదూరు ఉన్నత పాఠశాల పీవీ పురానికి చెందిన హరి ప్రసాద్ రెడ్డి 566 మార్కులతో ద్వితీయ స్థానం, అలాగే కేకేవీ పురం ఉన్నత పాఠశాల వడ్డిపల్లెకు చెందిన రిషిత 557 మార్కులతో తృతీయ స్థానం సాధించినట్లు వివరించారు. కేకేపురం ఉన్నత పాఠశాల 96% కుప్పం బాదూరు ఉన్నత పాఠశాల 92% తో మొదటి రెండు స్థానాలు సాధించాయి. కమ్మ కండ్రిగ ఉన్నత పాఠశాల 68% తో చివరి స్థానంలో నిలిచింది. అనంతరం మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పది పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## కాశ్మీర్ లోఉగ్రవాదుల దాడి పిరికిపందల చర్య: కె.వెంకట ముని..!

ప్రజాభూమి, చంద్రగిరి:

జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాం వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడినిభారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వెంకట మునిపేర్కొన్నారు.బుధవారం చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా వెంకట ముని మాట్లాడుతూఅమాయక పర్యాటకులపై జరిగిన ఈ కిరాతక దాడిని ముష్కర మూకల పిరికిపంద చర్యగాఅభివర్ణించారు. దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించరాదని అన్నారు. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు చేసిన ఈ దాడి దేశ శాంతి భద్రతలను భంగ పరిచే చర్యగా అభివర్ణించారు. రాజకీయాలకు అతీతంగా, ఈ దాడులకు వ్యతిరేకంగా అందరూ ఐక్యంగా పోరాడవలసిన సమయం ఇదని తెలిపారు. అలాగే ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ఘటనలో మరణించిన బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్రమణ్యం యాదవ్, దొరస్వామి, మురళి రెడ్డి, శంకర్ , టి. ఏ. ప్రసాద్, ఇందు శేఖర్,తదితరులు పాల్గొన్నారు.



## అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి: ఆధిపత్య పోరుతో ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు

### పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన ఎస్పీ అశోక్ కుమార్

ప్రజాభూమి, పులివెందుల



ఆధిపత్య పోరుతో ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హెచ్చరించారు బుధవారం ఆయన పులివెందుల సబ్ డివిజన్ సబ్ డివిజన్లోని లింగాల, పులివెందు ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా డిఎస్పి కార్యాలయం, పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలిం చారు. పెండింగ్ లో ఉన్న కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫ్యాక్షన్ గ్రామాలలో సమస్యల పరిష్కారం, అసాంఘిక కార్యక్రమాలు, తప్పిపో యిన బాలికల కేసులు, పెండింగ్లో ఉన్న కేసులపై సీఐ,ఎస్ఐ లకు దశా దిశా నిర్దేశించారు. అనంత రం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామాలలో భూ తగాదాలు,రిజిస్ట్రేషన్ సమస్యల ను గుర్తించామన్నారు. యాక్షన్ గ్రామాలలోని సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామ న్నారు.అలాగే రాజకీయ పార్టీలు ఆదిత్య పోరుతో ఘర్షణలు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. అదేవిధంగా పులివెందుల చుట్టుపక్క ప్రాంతాలలో మట్కా, జూదం,క్రికెట్ బెట్టింగ్ ఎక్కువగా ఉన్నాయని తమకు సమాచారం అందిందని వాటిపై ప్రత్యేక నిఘా ఉంచి టాస్క్ ఫోర్స్ పోలీసులతో గట్టిగా ఏర్పాటు చేస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ చాంద్ బాషా, రూరల్ సీఐ రమణ, ఎస్సైలు నారాయణ, విష్ణు నారాయణ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ లోన్‌లలో లబ్ధిదారుడి వాటాను తీసివేయాలి

### - జనుమాల నాగయ్య. బహుజన సైన్యం అధ్యక్షుడు.

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఎస్సి ల అభివృద్ధికి తోడ్పాటు అందించే ఎస్సీ కార్పొరేషన్ లోన్లలో లబ్ధిదారుడి వాటాగా ఐదు శాతం కట్టాలనే నిబంధనను తొలగించాలని బహుజన సైన్యం అధ్యక్షులు జనుమాల నాగయ్య బుధవారం న ఒక ప్రకటనలో ప్రభుత్వానికి సూచించారు.ఈ సందర్భంగా జనుమాల నాగయ్య మాట్లాడుతూ మిగతా సామాజిక వర్గాల లోన్ లలో లబ్ధిదారుడి వాటా లేదని, అత్యంత వెనుకబడిన ఎస్సి సామాజిక వర్గం లోన్ ల లో లబ్ధిదారుడు వాటా ఐదు శాతం ఏంటని ప్రశ్నించారు.మిగతా సామజిక వర్గాల లోన్ల లాగే ఎస్సీ కార్పొరేషన్లలో కూడా లబ్ధిదారులు వాటా తీసివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...

## ఉగ్రవాద దాడి మృతులకు మూడు రోజులు సంతాప దినాలు

### - దాడిని ఖండించిన జనసేన నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె




జమ్ము కాశ్మీర్ లోని బైసరన్ ప్రాంతంలో పర్యాట కులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఆ పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత, ఛలో పీఠాపురం సమన్వయ కర్త డా. దాసరి రవిశంకర్ అన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు స్థానిక పట్టణంలోని నాలురోడ్ల కూడలి లో దాసరి రవిశంకర్ ఆధ్వర్యంలో క్యాండిల్స్ వెలిగించి సంతాపం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ దుశ్చర్యను ఖండించి, మృతులకు సంతాపం తెలియ చేస్తున్నామన్నారు. జనసేన పార్టీ తరపున మృతులకు సంతాపం తెలియ చేస్తూ మూడు రోజుల పాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారని తెలిపారు. బుధవారం కూడళ్లలో కొవ్వొత్తులు వెలిగించాలని, రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం వరకు మానవ హారాలు నిర్వహించి ఉగ్రవాద దాడిని ఖండించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాగ మల్లికార్జున, చెన్నకృష్ణా రెడ్డి, వెంకట రమణ, సాయి, నారాయణ, కృష్ణ, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల, విద్యార్థుల ప్రతిభ

ప్రజాభూమి, వేముల

బుధవారం వెలుబడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారని,ప్రిన్సిపల్ శారద ,తెలిపారు,మార్కులు, ఎం స్వాతిక ,562, మార్కులు సాధించి చక్కటి ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ శారద, తెలియజేశారు. అలాగే 38 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 35 మంది విద్యార్థులు మంచి మార్కులతో పాస్కావడం జరిగింది అలాగే వేముల మండలంలోని కస్తూర్బా గురుకుల పాఠశాల నందు 92% రావడం జరిగింది మంచి మార్కులతో పాసైన విద్యార్థులకు ప్రిన్సిపల్ శారద , కు బృందము అభినందనలు తెలపడం జరిగింది




## ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు నోటు పుస్తకాలను పంపిణీ చేసినట్లు స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అనూరాధా తెలిపారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రభుత్వం నుండి మంజూరైన పాఠ్యపుస్తకాలను, రాత పుస్తకాలను అందజేసినట్లు ఆమె తెలిపారు. విద్యార్థులకు 855 పాఠ్యపుస్తకాలు, 7956 నోటు పుస్తకాలు మంజూరు కాగా వాటిని పంపిణీ చేశామన్నారు. గత ఏడాది కంటే ఈ విద్యా సంవత్సరం మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## హిందూపురంలో 75 శాతం ఉత్తీర్ణత-మున్సిపాలిటీలో అజిజియా ప్రథమం

### -ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగు పడిన ఫలితాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రభుత్వం పురపాలక, జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాల తగ్గట్టు వసతులు ఏర్పా టు చేయడంతో 10 ఫలితాల్లో గతం కంటే ఈ విద్యా సంవత్సరం ఫలితాలు మెరుగు పడ్డాయి. బుధవారం ప్రభుత్వం విడుదల చేసిన 10 ఫలితాల్లో హిందూపురం పురపాలక సంఘంలో నాలుగు పాఠశాలల్లో అజీజియా ఉర్దూ పాఠశాల 63 శాతం ఉత్తీర్ణత సాధించగా హస్నా ముబారక్ 536 మార్కులు సాధించి ప్రథమ స్థానం సాధించారు. నేతాజీ పాఠశాలలో గత సంవత్సరం కంటే తక్కువ శాతం ఫలితాలు వచ్చాయి. 33 శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానంలో ఉంది. ఈ పాఠశాలలో చదివిన మధులత 449 మార్కులు సాధించింది. ఎంతో చరిత్ర కలిగిన ఎంజిఎం పాఠశాలలో 55 శాతం ఉత్తీర్ణతతో పాటు సులేమాన్ సమీవుల్లా 490 మార్కులు సాధించారు. పద్మశ్రీ కల్లూరు సుబ్బరావు ఓరియంటల్ స్కూల్ 58 శాతం ఫలితాలు సాధించడంతో పాటు యశ్వంత్ 550 మార్కులు సాధించా మరు. ఇకా అన్ని పాఠశాలల ఫలితాలను పరిశీలిస్తే రాచపల్లి జిల్లా పరిషత్ పాఠశాల 52 శాతం ఫలితాలు సాధించడంతో పాటు చారీ 858 మార్కులు సాధించింది. ఎపిఎంఎస్ హిందూపురం 75 శాతంతో పాటు ఎం.దీక్షా 558 మార్కులు సాధించింది. మలుగూరు జిల్లా పరిషత్ పాఠశాల 78 శాతం మలుగూరు, సాంఘిక సంక్షేమ పాఠశాల 89 శాతం, కె. బసవనహళ్లి జిల్లా పరిషత్ పాఠశాల 29 శాతం, పూలకుంట జిల్లా పరిషత్ పాఠశాల 75శాతం, కొటిపి జిల్లా పరిషత్ పాఠశాల 15 శాతం, సంతేబిదనూరు జిల్లా పరిషత్ పాఠశాల 46, చౌళూరు జిల్లా పరిషత్ పాఠశాల 25 శాతం, తూమకుంట జిల్లా పరిషత్ పాఠశాల 19 శాతం, ముద్దిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ పాఠశాల 59 శాతం, బాలికల ప్రభుత్వ పాఠశాల 92 శాతం, సిపిఐ కాలనీలో ఉన్న బాలికల సాంఘిక సంక్షమ పాఠశాల 100 శాతం, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 60 శాతం, కొట్నూరు జిల్లా పరిషత్ పాఠశాల 54 శాతం, కెజిబివి హి హిందూపురం 97 శాతం, బాలుర ఎపిఎస్ డబ్ల్యూఆర్ 89 శాతం ఫలితాలు వచ్చాయి. ఇక ప్రైవేటు పాఠశాలలను పరిశీలన చేస్తే దీప్తి పాఠశాల 92 శాతం ఫలితాలు సాధించడంతో పాటు షమిత్ 580 మార్కులు సాధించింది. రినొల్డ్ స్కూల్ 76 శాతం ఫలితాలతో ఏ. షాహిద్ 495 మార్కులు సాధించాడు. ఎల్.ఆర్.జి. 92 శాతం, అన్నేలో 54శాతం, శ్రీ సరస్వతి విద్యాలయ 89, చిన్మయ విద్యాలయ 98, అల్ హి లాల్ స్కూల్ 58, తెలుగు మీడియం బాలయేసు విద్యాలయ–78, ఇంగ్లీష్ మీడియం బాలయేసు విద్యాలయ 89. శ్రీ చైతన్య 97, శ్రీ ఈశ్వర్ స్కూల్ 92, వెళాంగిణి మాతా స్కూల్ 87, పాంచజన్య బ్రిలియంట్ స్కూల్ 96, వేణు విద్యా విహార్ 75, ఎన్టీఆర్ స్కూల్ 62, అల్ అమీన్–82, నారాయణ 97, మనస్వీ స్కూల్ 96 శాతం, హుడా నేషనల్ స్కూల్ 80శాతం, ఇక్రా ఇంగ్లీష్ మీడియం స్కూల్ 95 శాతం ఉత్తీర్ణతతో పాటు ఫాతిమా 524 మార్కులు సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి గంగప్ప తెలిపారు. మొత్తం 2748 విద్యార్థులు పరీక్షలకు హాజరైనారని ఇందులో 2048 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి మండల స్థాయిలో 75 శాతం ఫలితాలు వచ్చినట్లు ఆయన వివరించారు.

## పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన జడ్పీహెచ్ హై స్కూల్ విద్యార్థులు

### ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మార్చి 2025 లో పదవతరగతి పరీక్ష ఫలితాలలో శత వసంతాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల విద్యార్థుల ప్రభంజనం.మార్చి నెలలో జరిగిన పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో జిల్లా పరిషత్బా లురఉన్నత పాఠశాల నుండి 254 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందు 222 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొంది 87 శాతం తో అగ్రస్థానంలో నిలిచారు ఇందు చెప్పల్లి శ్రీ హర్షసాయి 582 మార్కులతో మొదటి స్థానాన్ని.. కోట్ల వెంకట శివారెడ్డి 568 మార్కులతో ద్వితీయ స్థానాన్ని.. షేక్. ఖాసింవలి 564 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు.. మొత్తంగా 49 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించి విజయదుందభి మోగించారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులను.. సిబ్బందిని పలువురు అభినందించారు.మొదటి స్థానంలో నిలిచిన చప్పల్లి శ్రీ హర్ష సాయి ని..వారి తండ్రి పాఠశాల మేనేజిమెంట్ కమిటీ సభ్యులు చప్పల్లి నారాయణ ను పాఠశాల ఉపాధ్యాయులు. సిబ్బంది ఘనంగాసన్మానించి అభినందించారు. .ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పట్ల సమాజంలో నమ్మకం. విశ్వాస. విశ్వసనీయత పెంపొందిం చేందుకు ఈ ఫలితాలు ఉపయుక్తంగా ఉంటాయని.తల్లి తండ్రులు ప్రభుత్వ పాఠశాలల పట్ల విశ్వాసాన్ని ఉంచి తమ పిల్లలను చేర్పించి వారి బంగారు జీవితానికి బాటలువేయాలని పిలుపు నిచ్చారు.. ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులను..తల్లి తండ్రులు మరియు సిబ్బందిని అభినందించారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677